సూర్య
17వ వసంతంలోకి...
www.suryaa.com

నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
visit us @ http://epaper.suryaa.com
మంగళవారం | 27 ఫిబ్రవరి 2024 | విజయవాడ
సంపుటి 17 | సంచిక 124
| పేజీలు 8+8 | వెల: రూ. 6.50
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
కరెంట్ అఫైర్స్
నమూనా ప్రశ్నాపత్రాలు
విద్యా ఉద్యోగ సమాచారం
'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.

అనుగ్రహం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయనం - శిశిర ఋతువు, మాఘ మాసం శుద్ధ తదియ రా.11.27, హస్త తె.5.26 వ్యర్థం మ.12.13 నుంచి 1.59 వరకు
రాహుకాలం ఉ.9.00 నుంచి 10.30 వరకు, దుర్ముహూర్తం ఉ.8.48 నుంచి 9.14 వరకు తిరిగి రా.10.59 నుంచి 11.49 వరకు



## భూములు లాక్కొంటే
# ఖబడ్దార్
### మంత్రి ధర్మాన ప్రసాదరావు ధర్మాగ్రహం

2లో

ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ.. మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నేతల మీదే ఆయన గొంతు పెంచటం ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. మీడియాతో మాట్లాడిన ధర్మాన చేసిన వ్యాఖ్యలపై అటు వైసీపీ అధిష్ఠానం ఆరా తీస్తోంది. ప్రజాస్వామ్యంలో జనం ప్రతినిధులుగా గెలిచిన వారు పారదర్శకంగా, చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి ధర్మాన ప్రసాద రావు మీడియా సమావేశంలో చెప్పారు. అవినీతికి దూరంగా, బాధ్యతాయుతంగా ఉన్న తనను వైసీపీ అధిష్ఠానం పక్కనబెట్టటం మీద ఆయన అసంతృప్తిని వ్యక్తం చేయటమే గాక.. పార్టీ సీనియర్ నేత.. వైవీ సుబ్బారెడ్డి మీద మండి పడ్డారు.

- ఎన్నికల వేళ సిక్కోలులో మంత్రి ఘాటు వ్యాఖ్యలు
- శ్రీకాకుళం జిల్లాకు మూడు దశాబ్దాలుగదా ఎంతో మేలు చేశా
- ఎవడో కడప సుబ్బారెడ్డి.. మా భూములు దొబ్బేస్తే ఊరుకోం
- నువ్వు ఎవడివి.. శ్రీకాకుళం నీ అబ్బసొమ్ముకాదు
- సీనియర్‌నైన తన కోరికను మన్నించకపోవటం వల్లే ధర్మాన అసంతృప్తి
- ఇప్పటికే అనేక సందర్భాలలో వివాదస్పద వ్యాఖ్యలతో వార్తల కెక్కిన మంత్రి
- పార్టీని వీడుతారంటూ మరికొందరి ప్రచారం - అదే జరిగితే కాంగ్రెస్‌లో చేరే అవకాశం

## విద్యతోటే అభివృద్ధి

- మెగా డీఎస్సీ ప్రకటించి 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి
- టెట్ నిర్వహించాలి
- నిరుద్యోగుల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య



3లో

## దేశంలో పేదల కష్టాలు తీర్చేది మోడీనే

- సఫాయి కార్మికుడి కాళ్లు కడిగిన ఘనత మోడీతే
- వాళ్ల ఉద్యోగాలు ఊడగొట్టిన ఘనత కేసీఆర్‌దే
- మూడోసారి బిజెపి అధికారంలోకి వస్తుంది : ఈటల



3లో

## ప్రభుత్వ జోక్యం లేని
# సమాజం కావాలి
### అందుకు పదేళ్లుగా పోరాడుతున్నాను : ప్రధాని మోడీ

- రానున్న ఐదేళ్లల్లో ఈ జోక్యాన్ని పూర్తిగా తగ్గించేలా చూస్తా
- వికసిత్ భారత్‌కు పేదలు, రైతులు, యువత, మహిళలు మూల స్తంభాలు
- భవిష్యత్తులో దేశ అభివృద్ధికి టెక్స్‌టైల్స్ రంగం కీలకం
- ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది
- అతిపెద్ద టెక్స్‌టైల్స్ ఈవెంట్-2024ను ప్రారంభించిన ప్రధాని మోడీ

దేశంలోని అతిపెద్ద టెక్స్‌టైల్స్-2024 ఈవెంట్‌ను దిల్లీలోని భారత మండపం వేదికగా ప్రధాని నరేంద్రమోదీ ( సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 100 దేశాల నుంచి మూడు వేల మందికి పైగా ఎగ్జిబిటర్లు, కొనుగోలుదారులు, 40 వేల మంది వాణిజ్య సందర్శకులు హాజరయ్యారు.



6లో

ఎంపీ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు ఓటు వేస్తే
## ఒరిగేదేమీ లేదు



3లో

- కాంగ్రెస్‌కు చిత్తశుద్ధి లేదు: కిషన్ రెడ్డి
- భాగ్యలక్ష్మి క్లస్టర్ విజయ సంకల్ప యాత్రలో పాల్గొన్న కిషన్ రెడ్డి
- మోడీ సంక్షేమంతో పాటు జాతి గౌరవాన్ని పెంపొందించారని వ్యాఖ్య

## కుప్పం ప్రజల కల
# నెరవేర్చా

- సీమను తిట్టే బాబు కావాలా.. మంచి చేసే మీ బిడ్డ కావాలా?
- కుప్పంకు ప్రయోజనంలేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం
- చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా
- కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి
- కుప్పంలోని శాంతిపురం సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



2లో

టీడీపీ అధినేత చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 35 ఏళ్లు కుప్పం నియోజకవర్గానికి ఎమ్మెల్యే. ఆయన వల్ల మంచి జరిగిందా?. మీ బిడ్డ ప్రభుత్వంలో మంచి జరిగిందా అనేది ఆలోచించుకోవాలని కుప్పం ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు.

## ఇంటింటికీ
# రూ.5 వేలు ఇస్తాం

- మహిళ పేరు మీదనే చెక్కు పంపిణీ
- మీరు ఏం చేస్తున్నారో దేవుడు చూస్తున్నాడు
- సీఎం అయ్యాక ఆయన ప్రత్యేక హెూదా కోసం ఉద్యమం చేశారా?
- అనంతపురం కాంగ్రెస్ న్యాయ సాధన బహిరంగ సభలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల




2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

# ఉత్తరాంధ్ర ద్రోహి జగన్

- ఉత్తరాంధ్రలో జగన్ ముఠా దోపిడీ
- టీడీపీ-జనసేన పొత్తు సూపర్ హిట్
- పొత్తును చెడగొట్టేందుకు జగన్ శతవిధాలా ప్రయత్నం చేశాడు, ఇప్పుడూ కుట్రలు చేస్తున్నాడు
- నష్టాల్లో ఉన్న ఆర్టీసీని పట్టించుకోడు..కోట్ల ఖర్చుచేసి బుల్లెట్ ప్రూఫ్ బస్సులు కొన్నాడు
- శ్రీకాకుళం రా..కదలిరా సభలో టీడీపీ అధినేత నారా చంద్రబాబు నాయుడు

శ్రీకాకుళం జిల్లా టీడీపీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి ఆదరిస్తున్న మీరు మళ్లీ ఆదరిస్తారని నమ్ముతున్నా. ఈ జిల్లా నా మనసుకు ఎంతో దగ్గర. నేను ఎప్పుడూ అభిమానించే జిల్లా. రాష్ట్రానికి సమర్థమైన నాయకత్వాన్ని అందించిన జిల్లా ఇది. నా మిత్రుడు, ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడు సొంత జిల్లా ఇది. బీసీ సింహం ఎర్రన్నను స్మరించుకుంటూ సభను మొదలుపెడదాం. అరాచక పాలనను ఇంటికి పంపేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా లేదా? వైసీపీ రాక్షస పాలనలో అందరం బాధితులమే. నేనూ బాధితుడినే. అచ్చెన్నాయుడిని ఎలా అరెస్ట్ చేశారో చూశాం. కళా వెంకట్రావుపై తప్పుడు కేసులు పెట్టారు.



2లో

## ఉమ్మడి కృష్ణాజిల్లాలో
# వైసీపీకి బిగ్ షాక్ !

- టిడిపిలోకి ఎమ్మెల్యే పార్థసారధి, భవకుమార్, తుమ్మల చంద్రశేఖర్
- పసుపు కండువా కప్పి ఆహ్వానించిన లోకేష్

అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు షాకుమీద షాకులిస్తున్నారు. ఎన్నికలనాటికి ఆ పార్టీలో ఎంతమంది ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. పెనమలూరు ఎమ్మెల్యే, ప్రముఖ బిసి నాయకుడు కొలుసు పార్థసారధి, విజయవాడ నగర వైసిపి అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ మాజీ చైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ సోమవారం యువనేత లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో ముగ్గురు నేతలకు లోకేష్ పసుపు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు.



2లో

సూర్య
విజయవాడ
మంగళవారం
27 ఫిబ్రవరి 2024




## ఇండిపెండెంట్‌గా పోటీ చేస్తా : మాజీ ఎమ్మెల్యే కలవపూడి శివ

పశ్చిమగోదావరి బ్యూరో, ప్రతినిధి: ఉంది నియోజకవర్గం నుండి స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని ఉండి నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వేటుకూరి శివరామరాజు (కలవపూడి శివ) ప్రకటించారు. తెలుగుదేశం పార్టీ ఉండి నియోజకవర్గ అభ్యర్థిగా సిట్టింగ్ ఎమ్మెల్యే రామరాజును ప్రకటించింది. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవమున్న కలవపూడి శివ గత సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబునాయుడు సూచన మేరకు నరసాపురం నుండి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అయితే సోమవారం కలవపూడి శివ నియోజకవర్గంలో తన అనుచరులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన బాగోద్వేగానికి గురయ్యారు. ఈ సందర్భంగా కలవపూడి శివ మాట్లాడుతూ ఉండి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీని పటిష్టం చేయడానికి తాను ఎంతో కృషి చేశానని అన్నారు. రెండు పర్యాయాలు ఉండి నియోజకవర్గ ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందానన్నారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో తాను ఎమ్మెల్యేగా పోటీ చేయాల్సి ఉండగా పార్టీ అధిష్టానం సూచన మేరకు తనకు మిత్రుడైన రఘురామ కృష్ణంరాజు పై పోటీ చేశానన్నారు. త్వరలో జరగబోయే అసెంబ్లీ ఎన్నికల్లో తనకు టికెట్ వస్తుందని ఆశించానని, అయితే కనీసం పార్టీ అధిష్టానం తన సంప్రదించకుండా టికెట్ ప్రకటించడం బాధకు గురి చేసిందన్నారు.

# ప్రజల కల సాకారం చేసాం

● సీమను తిట్టే బాబు కావాలా.. మంచి చేసే మీ బిడ్డ కావాలా? ● కుప్పంకు ప్రయోజనంలేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం ● చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా ● కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి ● కుప్పంలోని శాంతిపురం సభలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి



కుప్పం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : టీడీపీ అధినేత చంద్రబాబు 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా, 35 ఏళ్లు కుప్పం నియోజకవర్గానికి ఎమ్మెల్యే. ఆయన వల్ల మంచి జరిగిందా?. మీ బిడ్డ ప్రభుత్వంలో మంచి జరిగిందా అనేది ఆలోచించుకోవాలని కుప్పం ప్రజలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కోరారు. రెండు లక్షల మంది ప్రజలకు మంచినీరు, సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసిందని సీఎం జగన్ చెప్పుకొచ్చారు. కుప్పంలోని శాంతిపురం సభలో సీఎం జగన్ మాట్లాడుతూ 2022లో కుప్పంకు వచ్చినప్పుడు కృష్ణా నీటిని తీసుకొస్తానని హామీ ఇచ్చాను. ఇప్పుడు కృష్ణా జలాలను సగర్వంగా కుప్పంకు తీసుకువచ్చాం. 672 కిలోమీటర్ల దూరం నుంచి కృష్ణా జలాలు కుప్పం ప్రవేశించాయి. కుప్పం ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్నాను. కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేస్తామని చెప్పిన చేసి చూపించాం. కుప్పానికి కృష్ణమ్మ నీరు తీసుకొచ్చింది మీ బిడ్డ అని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. కుప్పానికి 35ఏళ్లు ఎమ్మెల్యేగా ఉన్న చంద్రబాబు ఏం చేశాడని సీఎం జగన్ ప్రశ్నించారు. ప్రజల గురించి, పేద వాడి గురించి ఆలోచన చేసే మీ బిడ్డ మార్క్ రాజకీయం కావాలా? లేక మోసం చేసే చంద్రబాబు కావాలా? అని ముఖ్యమంత్రి జగన్ కుప్పం ప్రజలను అడిగారు. చంద్రబాబుకు నా మీద కోపం వచ్చినప్పుడల్లా కొన్ని మాటలు వస్తుంటాయి. పులివెందులను, కడపను తిడతాడు. చివరికి రాయలసీమను కూడా తిడుతూ ఉంటాడు. కానీ అందుకు భిన్నంగా మీ జగన్ ఏనాడూ కూడా ఇక్కడి ప్రజల్ని గానీ, కుప్పం నియోజకవర్గాన్ని కానీ ఒక్క మాట అనలేదు. పైగా మిమ్మల్ని గుండెల్లో పెట్టుకుని మంచి చేస్తున్నది మీ బిడ్డ. చంద్రబాబు ఎంత అన్యాయస్తుడంటే ఇచ్చే అరకొర సొమ్ముకూడా తన నియోజకవర్గంలో కూడా తనవారు, తనకు కాని వారు అని ఎలా విభజించాడో నేను చెప్పిన ప్రతి పథకంలో పెరిగిన లబ్ధిదారులను చూస్తే అందరికీ అర్థం అవుతుంది. ఈ పెద్దమనిషి బీసీలు ఎక్కువగా ఉన్న ఇక్కడ, తన ధనబలం చూపిస్తూ ఈ నియోజకవర్గానికి వచ్చి బీసీల సీటు కబ్జా చేసి 35 ఏళ్లుగా రాజ్యం ఏలుతున్నాడు. కనీసం ఇక్కడ సొంత ఇల్లు అయినా కట్టుకున్నాడా? ఆయన ఎమ్మెల్యేగా గెలవడం కోసం మీతో పని కావాలి. కానీ ఇక్కడ ఇల్లు కట్టుకోవాలని ఆలోచన కూడా ఏరోజూ రాలేదంటే ఈ మనిషి మీ మీద చూపిస్తున్న ప్రేమ ఎలాంటిదో అర్థం చేసుకోవాలని కోరారు.



***పొత్తులెందుకు అని అడిగితే మాట్లాడడు :*** ఎ ్ గా ం తె ' నియోజకవర్గానికే మంచి చేయని ఈ మనిషి 75 సంవత్సరాల వయసు వచ్చిన తర్వాత మరో నలుగురితో పొత్తు పెట్టుకొని ఎన్నికల్లోకి దిగుతున్నాడు. పొత్తులెందుకు అని అడిగితే మాట్లాడడు. మీ పేరు చెబితే ఒక్క మంచి పని అయినా ఉందా? ఒక్క స్కీమ్ అయినా ఉందా అని అడిగితే మాట్లాడడు. ప్రజల గురించి, పేద వాడి గురించి ఆలోచన చేసే మీ బిడ్డ మార్క్ రాజకీయం కావాలా? లేకపోతే ఎన్నికల్లో మిమ్మల్ని ఉపయోగించుకొని తర్వాత గాలికి వదిలేసే రాజకీయం చంద్రబాబు చేస్తున్నది కావాలా?. 14 సంవత్సరాలు తాను చేసింది ఏంటంటే ఒక పెద్ద సున్నా కనిపిస్తుంది. ఎన్నికలు వచ్చే సరికే ప్రజల్ని వెన్నుపోటు పొడవడం కోసం, మోసం చేయడం కోసం రంగులతో మేనిఫెస్టో తెస్తాడు. ప్రతీ ఇంటికీ కేజీ బంగారం, బెంజ్ కారు కొనిస్తానంటాడు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకని వ్యాఖ్యలు చేశారు.

***చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా? :*** కుప్పానికి ఏమీ చేయని చంద్రబాబు ఇక్కడ ఎమ్మెల్యేగా అర్హుడేనా?. చంద్రగిరిలో మంత్రిగా ఉంటూ పోటీ చేసిన చంద్రబాబు చిత్తుగా ఓడారు. 35 ఏళ్లు ఇక్కడ ఎమ్మెల్యేగా ఉండి కనీసం ఇల్లు కూడా కట్టుకోలేదు. కుప్పం ప్రజలు చంద్రబాబును నిలదీయాల్సిన అవసరం ఉంది. చంద్రబాబు పేరు చెబితే గుర్తొచ్చే ఒక్క పథకమైనా ఉందా?. 14 ఏళ్లు సీఎంగా ఉండి ఏ ఒక్క ఇంటికైనా మంచి చేశారా?. మంచి చేసుంటే చంద్రబాబుకు పొత్తులెందుకు?. కాపులకు చంద్రబాబు చేసిన మంచి ఏమిటో చెప్పాలి. రంగాను హత్య చేయించింది చంద్రబాబే కదా. ఇప్పుడు వైఎస్సార్‌సీపీ తరవున భరత్‌ను కుప్పం ఎమ్మెల్యేగా గెలిపించండి. భరత్ గెలిచిన తర్వాత మంత్రి చేస్తాం. కుప్పాన్ని ఇంకా అభివృద్ధి చేస్తాం. రెండు లక్షల మంది ప్రజలకు మంచినీరు. సాగునీరు అందించాలని మీ బిడ్డ ప్రభుత్వం కుప్పం ప్రజల కలను సాకారం చేసింది. కృష్ణా జలాల నిల్వ కోసం మరో రెండు ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టాం. అందుకోసం పరిపాలనపరమైన అనుమతులు కూడా ఇచ్చాం. కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లో 110 చెరువులను నింపుతాం. ఒక టీఎంసీ నీటి నిల్వ సామర్థ్యంతో కుప్పంకు సాగు, తాగునీటి కష్టాలు తీరుస్తున్నాం. 6300 ఎకరాలకు సాగునీరు అందిస్తున్నాం. ఈ 35 ఏళ్ల కాలంలో కుప్పం బ్రాంచ్ కెనాల్ పనులు పూర్తి చేయలేకపోయారు. కుప్పంకు ప్రయోజనంలేని చంద్రబాబుతో రాష్ట్రానికి ఏం ప్రయోజనం. కుప్పం బ్రాంచ్ కెనాల్ ప్రాజెక్టును చంద్రబాబు నిధులు పారే ప్రాజెక్టుగా చేసుకున్నారు. ప్రాజెక్ట్ అంచనాలు పెంచి అయినవాళ్లకు కాంట్రాక్టులు కట్టబెట్టారు. చంద్రబాబు హయాంలో లాభాలు ఉన్న పనులు మాత్రమే చేశారు. వెల్లూరు మెడికల్ కాలేజీని చిత్తూరు జిల్లాకు రాకుండా చేసింది చంద్రబాబు. కులం, మతం, ప్రాంతం, పార్టీతో సంబంధం లేకుండా సంక్షేమాన్ని అందించాం. రాష్ట్రంలో పెన్షన్ల కోసం క్యూలైన్‌లో నిల్చోవాల్సిన అవసరం లేకుండా చేశాం. ప్రతీనెలా ఇంటికే వచ్చి వలంటీర్లు పెన్షన్ అందిస్తున్నారు. చంద్రబాబు హయంలో అరకొర ఫీజు రియింబర్స్‌మెంట్ ఇచ్చారు. ఇప్పుడు ప్రతీ విద్యార్థికి వంద శాతం ఫీజు రియింబర్స్‌మెంట్ చెల్లిస్తున్నాం. ఏ ఒక్కరూ మిస్ అవకుండా అందరికీ ప్రయోజనం చేకూరుస్తున్నాం. ప్రజలను మోసం చేయడానికి రంగుల మేనిఫెస్టోతో వస్తారు. కేవలం అవసరానికి వాడుకుని వదిలేసే చంద్రబాబు ఎందుకని ప్రశ్నించారు.

## ఉత్తరాంధ్ర ద్రోహి జగన్



శ్రీకాకుళం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : శ్రీకాకుళం జిల్లా టీడీపీకి కంచుకోట. పార్టీ ఆవిర్భావం నుంచి ఆదరిస్తున్న మీరు మళ్లీ ఆదరిస్తారని నమ్ముతున్నా. ఈ జిల్లా నా మనసుకు ఎంతో దగ్గర. నేను ఎప్పుడూ అభిమానించే జిల్లా. రాష్ట్రానికి సమర్థమైన నాయకత్వాన్ని అందించిన జిల్లా ఇది. నా మిత్రుడు, ఉత్తరాంధ్ర ముద్దు బిడ్డ ఎర్రన్నాయుడు సొంత జిల్లా ఇది. బీసీ సింహం ఎర్రన్నను స్మరించుకుంటూ సభను మొదలుపెడదాం. అరాచక పాలనను ఇంటికి పంపేందుకు మీరు సిద్ధంగా ఉన్నారా లేదా? వైసీపీ రాక్షస పాలనలో అందరం బాధితులమే. నేనూ బాధితుడినే. అచ్చెన్నాయుడిని ఎలా అరెస్ట్ చేశారో చూశాం. కళా వెంకట్రావుపై తప్పుడు కేసులు పెట్టారు. రాక్షస పాలన నుంచి రాష్ట్రాన్ని కాపాడుకుందాం. విభజనతో రాష్ట్రం నష్టపోయింది. అభివృద్ధి చేయాలనే పంతంతో 2029 విజన్ తయారుచేసుకున్నాను. అమరావతి, పోలవరం, పరిశ్రమలకు పెద్దపీట వేశా. విభజన కంటే జగన్ రెడ్డి విధ్వంసపాలన వల్లే ఏపీ ఎక్కువ నష్టపోయింది.

***జగన్ పాలనలో పేదలు...నిరుపేదలయ్యారు :*** జగన్ రెడ్డి పాలనలో ఒక్కరి జీవితాల్లోనైనా మార్పు వచ్చిందా? జగన్ పాలనలో పేదలు మరింత నిరుపేదలయ్యారు. వైసీపీ నేతలు ధనవంతులయ్యారు. రూ.10 రూ.100 దోచుకునే దొంగ జగన్ రెడ్డి. యువతకు ఉద్యోగాల్లేవు..నిత్యావసర ధరలు పెరిగాయి. మహిళలకు రక్షణ లేదు. ఐదేళ్ల జగన్ పాలనలో రాష్ట్రం 30 ఏళ్ల వెనక్కు పోయింది. నేను పేదల మనిషి అని జగన్ కొత్త డ్రామా చేస్తున్నాడు జగన్ రెడ్డి. నువ్వు ఏవిధంగా పేదవాడివో చెప్పాలని సవాల్ చేస్తున్నా. ఇప్పుడు మీరంతా సిద్ధమా...మీ ఓటుతో కలియుగ భస్మాసురుడిని ఓడించేందుకు సిద్ధమా? 9 సార్లు కరెంటు చార్జీలు పెంచిన నువ్వు పేదల ప్రతినిధివా? రూ.200 వచ్చే బిల్లు రూ.800 రావడానికి నువ్వు కాదా కారణం? 3 సార్లు ఆర్టీసీ చార్జీలు పెంచిన వ్యక్తి పేదవాడా? ఆర్టీసీ నష్టాల్లో ఉంటే పట్టించుకోడు. కోట్ల ఖర్చు బుల్లెట్ ప్రూఫ్ బస్సులు పెట్టుకుంటున్నాడు.

***జగన్ నాటకాల ముందు సురభినాటకాలూ పనిచేయవు :*** చెత్త మీద కూడా పన్ను వేసిన చెత్త ముఖ్యమంత్రి ఎవరు తమ్ముళ్లూ జగన్ ఒక్కో కుటుంబంపై రూ.8 లక్షల భారం వేశాడు. జగన్ రెడ్డి నాటకాల ముందు సురభి నాటకాలు కూడా పనిచేయవు. రుషికొండపై రూ.500 కోట్లతో ప్యాలెస్ కట్టాడు. నువ్వా పేదవాడివి? పేదలకు టిడ్కో ఇళ్లు కట్టివ్వకుండా హైదరాబాద్, బెంగుళూరు సహా అన్ని చోట్ల ప్యాలెస్ లు కట్టుకున్నాడు. సాక్షి పత్రికకు వెయ్యి కోట్ల ప్రకటనలు ఇచ్చాడు. ఇతని సాక్షి కోసమే ప్రభుత్వం ఉందనుకుంటున్నాడు. చెత్త సలహాదారుల కోసం రూ.680 కోట్ల ప్రజాధనం దోచిపెట్టాడు. మీకు ఉద్యోగం రావాలన్నా..మీ భవిష్యత్ బాగుండాలన్నా టీడీపీ జనసేన ప్రభుత్వం రావాలి. మీకు ఉద్యోగాలు ఇప్పించే బాధ్యత మాది. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు ఇస్తాం. ఉద్యోగం వచ్చే వరకూ రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తాం. వర్క్ స్టేషన్లు ఏర్పాటు చేస్తాం. యువత రోడ్డు మీదకు వచ్చి సైకిల్ ఎక్కి టీడీపీ-జనసేన జెండాలు పట్టుకోండి. కొత్త ఓటర్లు మీ భవిష్యత్ ను బంగారు బాటవైపు వేయండి. ఇంట్లో కూర్చోకుండా బాధ్యతగా ఓటు వేయండి. హైదరాబాద్ కంటే బ్రహ్మాండంగా ఉండాలని అమరావతి రాజధానికి శ్రీకారం చుట్టాం. తెలంగాణ తలసరి ఆదాయం కంటే మన ఆదాయం తక్కువుంది. ఐదేళ్లు కష్టపడి 35 శాతం నుంచి 27 శాతానికి ఆ వ్యత్యాసం తగ్గించాం. తెలుగుదేశం మళ్లీ అధికారంలోకి వచ్చి ఉంటే మన పరిస్థితి ఇంకా మెరుగ్గా ఉండేది. జగన్ రెడ్డి అరాచ పాలన వల్ల ఏపీ-తెలంగాణ మధ్య తలసరి ఆదాయంలో 44 శాతం తలసరి తేడా వచ్చింది.

# భూములు లాక్కొంటే ఖబడ్దార్

● ఎన్నికల వేళ సిక్కోలులో మంత్రి ఘాటు వ్యాఖ్యలు ● శ్రీకాకుళం జిల్లాకు మూడు దశాబ్దాలుగా ఎంతో మేలు చేశా ● ఎవడో కడప సుబ్బారెడ్డి.. మా భూములు దొబ్బేస్తే ఊరుకోం ● నువ్వు ఎవడివి.. శ్రీకాకుళం నీ అబ్బసొమ్ముకాదు ● సీనియర్‌నైన తన కోరికను మన్నించకపోవటం వల్లే ధర్మాన అసంతృప్తి ● ఇప్పటికే అనేక సందర్భాలలో వివాదస్పద వ్యాఖ్యలతో వార్తల కెక్కిన మంత్రి ● పార్టీని వీడుతారంటూ మరికొందరి ప్రచారం - అదే జరిగితే కాంగ్రెస్‌లో చేరే అవకాశం



శ్రీకాకుళం... ఏపీ అసెంబ్లీ ఎన్నికలకు రంగం సిద్ధమవుతున్న వేళ.. మంత్రి ధర్మాన ప్రసాదరావు సంచలన వ్యాఖ్యలు చేశారు. సొంత పార్టీ నేతల మీదే ఆయన గొంతు పెంచటం ఇప్పుడు రాజకీయవర్గాల్లో చర్చగా మారింది. మీడియాతో మాట్లాడిన ధర్మాన చేసిన వ్యాఖ్యలపై అటు వైసీపీ అధిష్టానం ఆరా తీస్తోంది. ప్రజాస్వామ్యంలో జనం ప్రతినిధులుగా గెలిచిన వారు పారదర్శకంగా, చిత్తశుద్ధితో పనిచేయాలని మంత్రి ధర్మాన ప్రసాద రావు మీడియా సమావేశంలో చెప్పారు. అవినీతికి దూరంగా, బాధ్యతాయుతంగా ఉన్న తనను వైసీపీ అధిష్టానం పక్కనబెట్టటం మీద ఆయన అసంతృప్తిని వ్యక్తం చేయటమే గాక.. పార్టీ సీనియర్ నేత.. వైవీ సుబ్బారెడ్డి మీద మండి పడ్డారు. మూడున్నర దశాబ్దాలుగా తమ కుటుంబం రాజకీయాల్లో క్రియాశీలకంగా ఉందని, ఎమ్మెల్యేగా, మంత్రిగా తాను శ్రీకాకుళం జిల్లాకు ఎంతో మేలు చేశానని వివరించారు. రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో వైసీపీ తనకు తాను చేసిన అభివృద్ధి ఎవరూ చేయలేదన్నారు. కడప నుంచి ఎవడో సుబ్బారెడ్డి వచ్చి భూమి మా జిల్లాలోని భూములను దొబ్బేస్తామన్నాడు. నువ్వు ఎవడివి.. శ్రీకాకుళం నీ అబ్బసొమ్ముకాదు.. వచ్చిన వాడు ఏ పార్టీ అనేది చూడను. ఎక్కడ నుండో వచ్చి ఇక్కడ పెత్తనం చేస్తానంటే నడవదు. వాటిని ఎట్టి పరిస్థితిలో అంగీకరించబోను. శ్రీకాకుళంలోని సహజ వనరులు కొట్టేసేందుకే ఎక్కడెక్కడి వాళ్లో వస్తున్నారు. ఇదిలాగే కొనసాగితే.. ఇదంతా రౌడీల చేతిలోకి వెళిపోతుంది. మిగతా ప్రాంతాలు ఇలానే పాడైపోయాయి. శ్రీకాకుళం ప్రశాంతమైన ప్రాంతం. దీన్ని ఇలాగే ఉంచుతామని పరోక్షంగా సుబ్బారెడ్డి మీద మండిపడ్డారు.

జిల్లాకు ఇంత అభివృద్ధి చేసినా మేం మీ దృష్టిలో లేకపోతే.. మీ ఇష్టం. నేను గెలిస్తే మంచిది. ఓడినా మీ స్నేహితుడిగా ఉంటా అని వ్యాఖ్యానించారు. నిజానికి ధర్మాన తన కుమారుడికి టికెట్ కోరాడనీ, దానికి ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్ వైవీ సుబ్బారెడ్డి ఒప్పుకోలేదనే వార్తలు గతంలో వచ్చాయి. అటు సీఎం సైతం ధర్మాన కుమారుడికి బదులు ఈసారికి ధర్మాన ప్రసాదరావునే పోటీచేయాలని కోరినట్లు సమాచారం. అయితే.. కొన్ని చోట్ల వారసులకు అవకాశం ఇచ్చిన సీఎం.. సీనియర్‌నైన తన కోరికను మన్నించకపోవటంతో ధర్మాన అసంతృప్తికిలోనైనట్లు చెబుతున్నారు. ఈ నేపథ్యంలోనే ఆయన వైవీ సుబ్బారెడ్డి భూకబ్జాలను, అవినీతి వ్యవహారాల మీద గొంతుపెంచి మాట్లాడుతున్నారని ఆయన అభిమానులు భావిస్తున్నారు మరోవైపు మంత్రి ధర్మాన ప్రసాదరావు పదే పదే సంచలన వ్యాఖ్యలు చేస్తూ వార్తల్లో వ్యక్తిగా మారారు. గత కొంతకాలంగా ధర్మాన బహిరంగ సభకు వస్తున్నారంటే చాలు కచ్చితంగా ఏదో ఒక కలకలం రేవుతారనే పేరు పడిపోయింది. తాజాగా ఆయన మరోసారి మాటల తూటాలు పేల్చారు. ప్రతిపక్షాలపైనే కాదు, ప్రజలపై, సొంత పార్టీ నేతలపై కూడా ధర్మాన విరుచుకుపడటం సహజంగా మారిపోయింది. ఈసారి ఆయన సొంత పార్టీ నేతల్ని టార్గెట్ చేయటం ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. తన కుమారుడికి సీటు ఇవ్వని పక్షంలో ధర్మాన పార్టీ మారుతున్నారన్న ప్రచారం ఊపందుకుంది. కాంగ్రెస్‌లో చేరి శ్రీకాకుళం నుంచి తన తనయుడిని పోటీకి నిలువుతారంటూ మరో ప్రచారం సాగుతోంది. ఓ వైపు పార్టీ కార్యకర్తలలో , తన అనుచరులలో ఉత్సాహం నింపుతునే చేస్తున్న వ్యాఖ్యలు వివాదస్పదమవుతున్నయని జిల్లా రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆమధ్య అమరావతి రైతుల అరసవెల్లి యాత్ర సందర్భంలో కూడా ధర్మాన సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉత్తరాంధ్రకు వచ్చి మా పీక కోస్తారా అని ప్రశ్నించారు. వారిని రాజకీయంగా చితక్కొట్టాలని ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఆ తర్వాత ఓ సభలో.. వైసీపీకి ఓటు వేయకపోతే వారి చేయిని వారే నరుక్కున్నట్టు అంటూ కలకలం రేపారు ధర్మాన. తన సభనుంచి వెళ్లిపోతున్న మహిళలను ఉద్దేశించి ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. సభ అయిపోయాకే ఆటోలు తీయాలంటూ ఆయన డ్రైవర్లకు హుకుం జారీ చేశారు. ఏపీలో మగాళ్లంతా పోరంబోకుల్లా తిరుగుతున్నారంటూ గతంలో సంచలన వ్యాఖ్యలు చేశారు మంత్రి ధర్మాన. వైసీపీకి ఓటు వేస్తామని ఏ కుటుంబం అయినా చెబితే, వెంటనే వారితో దేవుడి పటంపై ఒట్టు వేయించాలని ఓ సందర్భంలో పార్టీ నాయకులకు సూచించారు.

## ఉమ్మడి కృష్ణాజిల్లాలో వైసీపీకి బిగ్ షాక్ !



అమరావతి, 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : అధికార వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఆ పార్టీ నేతలు షాకుమీద షాకులిస్తున్నారు. ఎన్నికలనాటికి ఆ పార్టీలో ఎంతమంది ఉంటారో తెలియని పరిస్థితి నెలకొంది. పెనమలూరు ఎమ్మెల్యే, ప్రముఖ బిసి నాయకుడు కొలుసు పార్థసారథి, విజయవాడ నగర వైసిపి అధ్యక్షుడు బొప్పన భవకుమార్, కమ్మ కార్పొరేషన్ మాజీ ఛైర్మన్ తుమ్మల చంద్రశేఖర్ సోమవారం యువనేత లోకేష్ సమక్షంలో తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఉండవల్లిలోని నివాసంలో ముగ్గురు నేతలకు లోకేష్ పసువు కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. రాష్ట్రం తిరిగి అభివృద్ధి బాట పట్టాలంటే చంద్రబాబు ద్వారా మాత్రమే సాధ్యమని నమ్మి తాము తెలుగుదేశం పార్టీలో చేరుతున్నట్లు వారు పేర్కొన్నారు. బిడ్డల భవిష్యత్తు కోసం రానున్న ఎన్నికల్లో రాష్ట్ర ప్రజలంతా చంద్రబాబును ముఖ్యమంత్రి చేయాల్సిన అవసరం ఉందని తెలిపారు. యువనేత నారా లోకేష్ మాట్లాడుతూ...రాష్ట్ర భవిష్యత్తు కోసం టిడిపితో కలసి పనిచేసేందుకు వచ్చిన పార్థసారథి, భవకుమార్, చంద్రశేఖర్ తో పాటు చేరిన నాయకులకు అభినందనలు తెలిపారు. తెలుగుదేశంపార్టీలో అన్నివర్గాలకు సముచిత ప్రాధాన్యత, గౌరవం ఉంటాయని చెప్పారు.

# ఇంటింటికీ రూ.5 వేలు ఇస్తాం

● మహిళ పేరు మీదనే చెక్కు పంపిణీ ● ఇందిరమ్మ అభయం ప్రకటించిన వైఎస్ షర్మిల ● మీరు ఏం చేస్తున్నారో దేవుడు చూస్తున్నాడు ● సీఎం అయ్యాక ఆయన ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా? ● జగన్ వైఎస్ రాజశేఖర్ వారసుడు ఎలా అవుతారు? ● అధికారంలోకి వచ్చాక వైసీపీ ఎంపీలు రాజీనామా చేశారా? ● అనంతపురం కాంగ్రెస్ న్యాయ సాధన బహిరంగ సభలో ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల



అనంతవురం నుంచి 'సూర్య' ప్రత్యేక ప్రతినిధి : వచ్చే ఎన్నికలే లక్ష్యంగా ఏపీ కాంగ్రెస్ మొదటి గ్యారంటీ ప్రకటించింది. ఇందిరమ్మ అభయం పేరుతో మొదటి గ్యారెంటీని ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ప్రకటించారు. ఈ పథకం కింద ప్రతి పేద కుటుంబానికి నెలకు రూ.5 వేలు ఇస్తామని హామీ ఇచ్చారు. మహిళ పేరు మీదనే చెక్కు పంపిణీ చేస్తామని అన్నారు. అనంతవురం పట్టణంలో ఏపీసీసీ నిర్వహించిన భారీ బహిరంగ సభలో ఆమె ఈ ప్రకటన చేశారు.

***జగన్ వైఎస్ రాజశేఖర్ వారసుడు ఎలా అవుతారు? :*** నవ్యాంధ్రను నిర్మిస్తామన్న జగన్ ప్రత్యేక హోదాను విస్మరించారని కాంగ్రెస్ ఏపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల విమర్శించారు. అనంతవురంలో నిర్వహించిన కాంగ్రెస్ న్యాయ సాధన సభకు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరయ్యారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు ఓటు వేసి గెలిపించాలని ప్రజలను కోరారు. అనంతరం షర్మిల మాట్లాడుతూ ఒక్కమాట కూడా నిలబెట్టుకోని జగన్ వైఎస్ రాజశేఖర్ వారసుడు ఎలా అవుతారని ప్రశ్నించారు.

***మూకుమ్మడి రాజీనామాలు చేస్తే హోదా ఎందుకు రాదు :*** ప్రధాని నరేంద్ర మోడీ రాష్ట్రానికి ప్రత్యేక హోదా హామీ ఇచ్చారు. హోదా కోసం గతంలో జగనన్న దీక్షలు చేశారు. మూకుమ్మడి రాజీనామాలు చేస్తే హోదా ఎందుకు రాదని ప్రశ్నించారు. ప్రజలు జగన్‌ను నమ్మి గెలిపించారు. మరి సీఎం అయ్యాక ఆయన ప్రత్యేక హోదా కోసం ఉద్యమం చేశారా? అధికారంలోకి వచ్చాక వైసీపీ ఎంపీలు రాజీనామా చేశారా? అధికారంలోకి రాగానే 23 వేల పోస్టులతో మెగా డీఎస్సీ వేస్తానని చెప్పి ఇప్పుడు ఎన్నికల వేళ హడావుడిగా 6వేల పోస్టులతో దగా డీఎస్సీ వేశారు. ఇది ప్రజలను మోసం చేయడం కాదా? కాంగ్రెస్ తరవున పోరాటం చేసిన నన్ను ఒక మహిళనని చూడకుండా దారుణంగా ప్రవర్తించి అడ్డుకున్నారు. జగన్ తన పాలనలో ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదు. మద్యపానం నిషేధం చేస్తానని చెప్పి ప్రభుత్వం ద్వారానే నాసిరకం మద్యం అమ్ముతున్నారని విమర్శించారు.

గతంలో పార్టీని నడిపిస్తే దూషిస్తున్నారు : గతంలో 3 వేల కి.మీ పాదయాత్ర చేసి పార్టీని నిలబెట్టాను. అలాంటిది చెల్లినని చూడకుండా నాపై, నా భర్తపై వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారు.

డబ్బులు పెట్టి సోషల్‌మీడియాలో దూషిస్తున్నారు. జగన్..మీరు ఏం చేస్తున్నారో దేవుడు చూస్తున్నాడు. నేను వైఎస్ రాజశేఖర్ బిడ్డని. రాష్ట్ర ప్రజలకు మేలు చేయడం కోసమే ఏపీ రాజకీయాల్లోకి అడుగుపెట్టా. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఇందిరమ్మ అభయం కింద ఇంటింటికి మహిళల పేరు మీద రూ.5 వేల ఆర్థిక సాయం అందజేస్తామని షర్మిల తెలిపారు.

## ఎంఎస్ఎంఇ రంగంలో యువతకు ఉపాధి కల్పన

వెలగపూడి, సూర్య ప్రధాన ప్రతినిధి : రాష్ట్రంలో ఎంఎస్ఎంఇ రంగం అభివృద్ధి ద్వారా చేయడం యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలను మెరుగు పర్చేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటు న్నట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి పేర్కొన్నారు.ఎంఎస్ఎంఇ రంరంలో చేపట్టిన వివిధ అభివృద్ధి చర్యలపై సోమవారం వెలగపూడి రాష్ట్ర సచివాలయంలో పరిశ్రమల శాఖ అధికారులతో సమీక్షించారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈరంగంలో అనేక వినూత్న ప్రాజెక్టులు చేపట్టడం ద్వారా యువతకు పెద్దఎత్తున ఉపాధి అవకాశాలను కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నట్టు స్పష్టం చేశారు.ఇప్పటికే వివిధ రంగాలకు సంబంధించి పలు ప్రాంతాల్లో క్లస్టర్లను ఏర్పాటు చేసి స్థానికంగా ఉపాధి అవకాశాలను మెరుగు పర్చడం జరుగుతోందని తెలిపారు.ఎంఎస్ఎంఇ-క్లస్టర్ డెవలప్మెంట్ కార్యక్రమం కింద రాష్ట్రంలో 100 ఇన్ఫ్రాస్ట్రక్చర్ క్లస్టర్లు(ఐడి)ఏర్పాటు చేయాలని లక్ష్యం కాగా ఇప్పటికే 57 క్లస్టర్లను గుర్తించగా ఇప్పటికే 8 క్లస్టర్లు పూర్తయ్యాయని సిఎస్ పేర్కొన్నారు.

సూర్య
విజయవాడ
మంగళవారం
27 ఫిబ్రవరి 2024


# సంపాదకీయం

editpage@suryaa.com

మానవాళి పరిణామక్రమంలో భాగంగా నాటి పాతరాతి యుగం నుంచి నేటి డిజిటల్ నానో యుగం వరకు మనిషి చూడని వింతలు లేవు, అనుభవించిన విడ్డూరాలు లేవు. ఒకనాటి ల్యాండ్ లైన్ ఫోన్ అంతరించి, నేడు స్మార్ట్ సెల్ ఫోన్ శరీరంలో శాశ్వత అంగమైంది. డిజిటల్ కమ్యునికేషన్ విప్లవంతో విశ్వమే అరచేతిలో తిష్ట వేసింది. అతి సామాన్య మానవాళి దినచర్య నుంచి కూడా వైజ్ఞానిక సాంకేతికశాస్త్రాలను వేరు చేయడం అసాధ్యం అయ్యింది. ఒక వ్యక్తి తన జీవితకాలంలో ఊహించడానికి కూడా వీలు కాని జీవనశైలి మార్పులను అబ్బురపడుతూ అనుభవపూర్వకంగా ఆస్వాదిస్తున్నాడు.

విశ్వ అత్యుత్తమ ఆవిష్కరణల్లో ప్రధానమైనది సైన్స్ మాత్రమే అని భావించి, దాని ప్రమేయం లేకుండా ప్రపంచ అభివృద్ధికి అడుగులు పడవని నమ్ముతున్నాం. ఈ అద్భుత సకారాత్మక మార్పులకు కారణం వైజ్ఞానికశాస్త్ర, సాంకేతికశాస్త్ర పరిశోధనా ఫలాలే అని విశ్వసిస్తున్నాం. వైజ్ఞానికశాస్త్ర ఆవిష్కరణలకు అంతం లేదు. నిన్నటి ఆవిష్కరణ నేడు పాతబడిపోతున్నది. నిత్యం ప్రయోగశాలల్లో నూతన ఆవిష్కరణలు జరుగుతూనే ఉన్నాయి. ఈ పరిశోధనా ఫలితాలు సైన్స్ సిద్ధాంతాలు, సూత్రాలు, పరికల్పనలు,

## వైజ్ఞానికశాస్త్ర దిశగా యువ మేధలు కదలాలి

ఆవిష్కరణలు టెక్నాలజీకి ఊపిరి పోస్తున్నాయి. వైజ్ఞానికశాస్త్రం లోంచి సాంకేతికశాస్త్రం పుట్టింది. ఇలా శతాబ్దాలుగా జరుగుతున్న శాస్త్రసాంకేతిక అభివృద్ధి ఫలాలను నేటి ఇంటర్నేట్ స్మార్ట్ యుగం మనస్పూర్తిగా ఆస్వాదిస్తున్నది. అత్యాధునిక శాస్త్రసాంకేతికాభివృద్ధితో కృత్రిమ మేధ కొత్తపుంతలు తొక్కడం, ప్రపంచమే కుగ్రామంగా మారడం ఆశ్చర్యకరంగా చూస్తూ విస్తుపోతున్నాం.

సైన్స్ అభివృద్ధిలో పాలుపంచుకున్న మహామహులు ఎందరో ఉన్నారు, వారందరికీ వందనాలు. ఈ సర్వోత్తమ శాస్త్రవేత్తల శ్రేణిలో ముందున్న వారిలో ఒకరు మన సర్ సి.వి. రామన్ (చంద్రశేఖర వెంకట రామన్) అని మనకు విధితమే. 28 ఫిబ్రవరి 1928న విశ్వవిఖ్యాత భౌతికశాస్త్ర శాస్త్రవేత్త, సర్ సి.వి. రామన్ పరిశోధనల ఫలితంగా రామన్ ఎఫెక్ట్ (రామన్ ప్రభావం)ను కనుగొన్న రోజుగా 28 ఫిబ్రవరి 1987కి భారతీయ సైన్స్ చరిత్రలో చోటు దక్కించుకున్నది. ఈ అద్భుత ఆవిష్కరణకు గుర్తుగా దేశవ్యాప్తంగా 28 ఫిబ్రవరిన జాతీయ వైజ్ఞానికశాస్త్ర దినోత్సవం (నేషనల్ సైన్స్ డే) ఘనంగా నిర్వహించుట జరుగుతోంది. రామన్ ఎఫెక్ట్ విశిష్టతను గుర్తించిన అంతర్జాతీయ వైజ్ఞానికశాస్త్ర సమాజం 1930లో భౌతికశాస్త్ర విభాగంలో సర్ సి. వి. రామన్కు నోబెల్ బహుమతిని ప్రకటించడం జరిగింది.జాతీయ వైజ్ఞానిక దినం-2024 నినాదంగా స్వదేశీ సాంకేతికతతో భారత వికాసం (ఇండిజీనియస్ టెక్నాలజీస్ ఫర్ వికసిత్ భారత్) అనబడ నినాద సారాంశం తీసుకోబడింది.

జాతీయ వైజ్ఞానికశాస్త్ర దినోత్సవంలో భాగంగా సైన్స్ అండ్ టెక్నాలజీల పట్ల సదవగాహన కల్పించే కార్యక్రమాలను నిర్వహిస్తూ విద్యాలయాలు, పరిశోధనాశాలలు, పౌరసమాజ వేదికల్లో సైన్స్ ఆధారిత ఉపన్యాసాలు, చర్చలు, సైన్స్ ప్రదర్శనలు, వ్యాస రచనలు, క్విజ్, ప్లనెటోరియం - జంతు ప్రదర్శనశాలల సందర్శనలు, వక్తృత్వ పోటీలు, ప్రయోగశాలల దర్శనాలు లాంటివి నిర్వహించుట ద్వారా నేటి యువత, రేపటి శాస్త్రవేత్తలకు ప్రేరణ దొరుకుతోంది. సైన్స్ పరిశోధనలతో మానవాళి జీవనశైలి సరళీకరించబడుతున్నది. శాస్త్రసాంకేతిక ప్రగతి వల్ల భూమి కుగ్రామమై అరచేతిలో స్మార్ట్ వైకుంఠం (గ్లోబల్ విలేజ్) వెలసింది. భౌతిక దూరాలు సమసిపోయాయి. దేశాల సరిహద్దులు రేఖలుగానే మిగిలి పోయాయి. సైన్స్ పట్ల అవగాహన, దాని అనువర్తనాలను మానవాళి జీవన ప్రమాణాలు పెంచడానికి, దాని ప్రాధాన్యతలను విద్యార్థి లోకానికి వివరించే వేదికలుగా నేషనల్ సైన్స్ డే ఉపయోగపడాలి. మానవాళి సంక్షేమానికి సైన్స్ వినియోగం, విద్యార్థుల ఏకాగ్రతను వైజ్ఞానికశాస్త్రం వైపు ఆకర్షిస్తూ తమ కెరీర్గా సైన్స్ అండ్ టెక్నాలజీని తీసుకోవాలని సందేశాలు ఇవ్వాలి. సైన్స్ ఆవిష్కరణలకు ఇరువైపుల పదను ఉంటుంది. సైన్సో మానవ వికాసం మాత్రమే జరగాలి. ఒకవేళ సైన్స్ అనే ఆవిష్కరణల ఆయుధాలను వినాశనానికి వాడితే క్షణాల్లో ప్రపంచమే అంధకారంలోకి పడిపోయే మానవ ఉనికి ప్రమాదంలో పడుతుందని అందరం గమనించాలి.

భారత్కు ప్రథమ సైన్స్ నోబెల్ బహుమతిని తెచ్చిన చంద్రశేఖర వెంకట రామన్ 07 నవంబర్ 1888న తమిళనాడులోని తిరుచిరాపల్లిలోని తమిళ బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశాఖపట్నంలో పాఠశాల విద్య, మద్రాస్ విశ్వవిద్యాలయంలో బియస్సీ, యంయస్సి పూర్తి చేసి బంగారు పతకాలు పొందారు. 1907 నుంచి 1933 వరకు కలకత్తాలోని ఇండియన్ అసోసియేషన్ ఫర్ ది కల్టివేషన్ ఆఫ్ సైన్స్‌లో భౌతికశాస్త్ర పరిశోధనలు చేశారు. 28 ఫిబ్రవరి 1928న కాంతి ధర్మాలను, ముఖ్యంగా స్కాటరింగ్ ఆఫ్ లైట్‌లో మరో శాస్త్రవేత్త కె.యస్. కృష్ణన్తో కలిసి చేసిన (పలు పారదర్శక పదార్థాల గుండా కాంతి ప్రయాణించినపుడు జరిగే కాంతి ధర్మాలలో మార్పులు) పరిశోధనల ఫలితంగా రామన్ ఎఫెక్ట్ అనబడే ప్రపంచ ప్రఖ్యాత ఫిజికల్ సైన్స్ దృగ్విషయం కనుగొనబడింది. తన శిష్యగణంలో జి.యన్. రామచంద్రన్, విక్రమ్ సారాభాయ్, శివరామకృష్ణన్, పంచరత్నమ్, శ్రీనివాస్ కృష్ణన్, రామనాథన్ లాంటి ఎందరో ప్రముఖ శాస్త్రవేత్తలు ఉన్నారు. ఉద్యోగ విరమణ అనంతరం రామన్ రీసెర్చి ఇనిస్టిట్యూట్ ఏర్పాటు చేసి, పరిశోధనలు కొనసాగించిన సర్ గౌరవ బిరుదాంకితులు సి.వి.రామన్ భారత యువతకు దారి దీపం కావాలి. భారత ప్రభుత్వ అత్యున్నత భారతరత్న పురస్కార గ్రహీత అయిన సర్ సి.వి.రామన్ ప్రతిభను మెచ్చి ఫెల్లో ఆఫ్ రాయల్ సొసైటీ, నైట్ బాచిలర్, హూజెస్ మెడల్, లెనిన్ పీస్ ప్రైజ్ లాంటి ప్రత్యేక అంతర్జాతీయ గుర్తింపులు తనను వరించాయి.

21 నవంబర్ 1970న తుది శ్వాస విడిచిన మన వాడైన సర్ సి.వి.రామన్ జీవితం నేటి యువతకు ప్రేరణ కావాలని, వారు సూచించిన వైజ్ఞానికశాస్త్ర దిశగా యువ మేధలు కదలాలని ఆశిద్దాం, మరిన్ని వైజ్ఞానిక ఆవిష్కరణలకు కారణమవుదాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# మతాన్ని పావుగా వాడేస్తున్న కమలనాధులు

- అధికారం హేట్రిక్‌గా అందుకోవాలనే ప్రయత్నాలు
- దేశం వెలుగుతోందంటూ ప్రచారం ముమ్మరం
- ఆదాయ అసమానతలు అంతకంతకు పెరిగాయి
- మందిరం పేరుతో మత విధ్వంసాల దిశగా నడకలు
- తాజా ఎన్నికలలోనూ రామ నామస్మరణ షురూ



నెల్లూరు నరసింహారావు
91 88863 96999

బీజేపీ కేంద్రంలో వరుసగా మూడవసారి అధికారాన్ని చేజిక్కించుకోవాలని ప్రయత్నిస్తోంది. ప్రస్తుత బీజేపీ ప్రభుత్వం పెట్టుబడిదారులకు అక్రమ మార్గాలలో సహాయం చేసింది, దేశంలో ఆదాయ అసమానతలను పెంచింది .సామాన్య ప్రజల జీవనోపాధిని నాశనం చేసింది. ముస్లిం వ్యతిరేకత ,రామరాజ్యంపై ఆశలు, నకిలీ విశ్వ గురు వంటి చౌక బారు నినాదాలతో హిందువుల ఓట్లను పొందాలనుకుంటున్నది..

బీజేపీ తిరిగి కేంద్రంలో అధికారాన్ని పొందకుండా మన దేశాన్ని, ప్రజలను రక్షించుకోవాలి.. ప్రతిపక్ష పార్టీలు ఎన్నికల ప్రచారంలో హిందుత్వ, రామ మందిరం, మత ధ్రువీకరణ మరియు ఫాసిజం గురించి మాట్లాడితే ఇంకా ఎక్కువ మంది హిందువులు బీజేపీ గుప్పిట్లోకి చేరవచ్చు, అందువలన, హిందుత్వ మరియు రాముడి గురించి మాట్లాడే బదులు, బీజేపీ తాము హిందువుల పార్టీ అని పైకి చెప్పుకుంటున్నప్పటికీ, బీజేపీ ఒక హిందూ వ్యతిరేక పార్టీ అనే నిజమైన దృక్పథాన్ని ప్రజలకు అందించాలి.దీనితోజాతీయ చర్చను, బీజేపీ ప్రభుత్వం గత 10 సంవత్సరాలుగా భారతీయులందరిపై, ముఖ్యంగా 110 కోట్ల పై సంఖ్యలో ఉన్న హిందువులపై చేసిన ఆర్థిక విధ్వంసం వైపు మళ్లించాలి.

భారతదేశంలో ఆర్థిక అసమానతలపై ఆక్స్ఫామ్ – 2022 నివేదిక ప్రకారం, దేశంలోని 1% మంది సంపన్నులు జాతీయ సంపదలో 42.5%, 10% మంది సంపన్నులు 77% కలిగున్నారు; అయితే, దిగువ 50% ప్రజలు కేవలం 2.8% సంపద మాత్రమే కలిగున్నారు. 90% భారతీయులను ఆర్థికంగా ఇబ్బంది పెట్టి కేవలం 10% మందిని మరింత సంపన్నం చేసేందుకు బీజేపీ ప్రభుత్వం 2014 నుండి కృషి చేస్తోంది. ఈ దుర్మార్గమైన ఆర్థిక విధానాలను కప్పిపుచ్చడానికి, బీజేపీ 80:20, అంటే దేశ జనాభాలో 80% హిందువులు మరియు 20% మైనారిటీలు అనే మతవిభజనను ముందుకు తెచ్చింది. దేశాన్ని మతపరంగా విభజించి అధిక సంఖ్యలో ఉన్న హిందువుల ఓట్లను పొందాలని భావిస్తున్నది. బీజేపీ విధానాలు , మైనారిటీలను సామాజికంగా, ఆర్థికంగా , రాజకీయంగా నాశనం చేయడమే కాకుండా, హిందువుల లోని మధ్యతరగతి, దిగువ మధ్యతరగతి, పేద మరియు నిరుపేదల ఆర్థిక స్థితిని , జీవనోపాధిని కూడా నాశనం చేస్తున్నాయి. గత దశాబ్దంలో హిందువుల (సంపన్నులైన 10% మినహా) జీవితాలను మెరుగుపరిచేందుకు బీజేపీ కృషి చేస్తున్నట్లుగా చేసే వాదనలు కేవలం అపోహలు మాత్రమే. నిజానికి, స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత అన్ని ప్రభుత్వాల కంటే ఎక్కువ మంది హిందువులను పేదరికంలోకి నెట్టింది బీజేపీ ప్రభుత్వమే. బీజేపీ ప్రభుత్వం హిందువుల కోసం పని చేస్తుందని చేసే ప్రచారం ఒక బూటకపు కథనం. వాస్తవానికి బీజేపీ ఒక హిందూ వ్యతిరేక పార్టీ.

జాతీయ ఆస్తులన్నీ వివిధ సమూహాలకు వారి జనాభా శాతం ప్రకారం చెందినవని భావిస్తే బీజేపీ ప్రభుత్వం గత దశాబ్దంలో పెట్టుబడిదారులకు అప్పగించిన పన్ను చెల్లింపుదారుల ప్రతి 100 రూపాయలలో, జాతీయ ఖనిజాలలో, అటవీ వనరులలో మరియు ప్రజా మౌలిక సదుపాయాల ఆస్తులలో, 80 రూపాయల కంటే లేదా 80% ఆస్తుల కంటే ఎక్కువ హిందువులకు చెందినవే. 20 రూపాయలు కంటే లేదా 20% ఆస్తుల కంటే తక్కువ మైనారిటీలకు చెందినవి.

.దీంతో బీజేపీ ప్రభుత్వ చర్యలు హిందువులకు ఎక్కువ ఆర్థిక నష్టాన్ని కలిగించినట్లు నిరూపించబడుతోంది. ప్రభుత్వ రంగ సంస్థలను, మౌలిక సదుపాయాలను,ప్రైవేటీకరించడం వల్ల, ఈ సామాజిక ఆస్తుల్లో 80 శాతం వాటా కలిగియున్న హిందువులకు ఎక్కువ నష్టం జరుగుతుంది. ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేటీకరణ, ప్రధానంగా, ఎస్సీ, ఎస్టీ, ఒబిసిల మరియు ఈ డబ్ల్యూఎస్ ల ఉపాధిని దెబ్బతీస్తుంది; ప్రైవేట్ సంస్థలకు ఉద్యోగాలలో రాజ్యాంగబద్ధంగా నిర్దేశించిన రిజర్వేషన్లను అమలు చేయాల్సిన బాధ్యత ఉండదు.. తద్వారా బీజేపీ హిందువుల జీవనోపాధికి తీవ్రమైన హాని చేస్తుంది.

ప్రభుత్వ రంగ బ్యాంకుల నుంచి పెట్టుబడిదారులు తీసుకున్న రూ.15.4 లక్షల కోట్ల రుణాలను బీజేపీ ప్రభుత్వం మాఫీ చేసింది. ఈ మొత్తాలు దిగువ, మధ్యతరగతి మరియు వేతన జీవుల కష్టార్జితం. అంతేకాకుండా, నష్టాల్లో ఉన్న ప్రభుత్వ రంగ బ్యాంకులకు ప్రజల సొమ్ముతో మూలధనాన్ని సమకూర్చింది; ఈ రెండు చర్యల వలన నష్టపోయినవారిలో 80% ప్రజలు హిందువులే. నోట్ల రద్దు సూక్ష్మ, చిన్న మరియు మధ్యతరహా పరిశ్రమల రంగాన్ని ,చిన్న వ్యాపారాలను నాశనం చేసింది; లక్షలాది మంది సామాన్యులు ఉద్యోగాలు కోల్పోయారు. వారిలో 80% మంది హిందువులే..

దేశంలోని ఎక్కువ సాగు భూమి హిందూ రైతులదే., పైగా లక్షలాది హిందూ కౌలు రైతులున్నారు. బీజేపీ ప్రభుత్వ నల్ల వ్యవసాయ చట్టాలు హిందూ రైతులకు వ్యతిరేకంగా కార్పొరేట్లకు లబ్ధి చేకూర్చేవిగా ఉన్నాయి. పెరిగిన ముడి సరుకుల ఖర్చులు, సరిపోని రుణ సదుపాయాలు, ప్రకృతి వైపరీత్యాలు, సహాయపడని భీమా పథకం, చట్టబద్ధమైన లాభసాటి ధరలు లేనందున ఆత్మహత్యలు చేసుకుంటున్న రైతులో అత్యధికులు హిందువులే .

ప్రభుత్వం కార్పొరేట్ పన్నులను 30% నుండి 22%కి తగ్గింపుతో పెట్టుబడిదారులకు లాభం, ప్రభుత్వ ఖజానాకు భారీ నష్టం జరిగింది. అయినా అదనపు పెట్టుబడులు గాని, కొత్త ఉద్యోగాలు గాని రాలేదు ; ఈ నిరుద్యోగ యువతలో అత్యధికులు హిందువులే . బీజేపీ ప్రభుత్వం జిఎస్టి పరిధిని ,రేట్లను పెంచి ప్రజల మీద ధరల భారం నెట్టింది, ఆరోగ్యం ,విద్యా రంగాలను విస్మరించింది; పేదల ఉపాధి పథకాలకు నిధులను తగ్గించింది కొత్త లేబర్ కోడ్లతో కార్మికులకు హాని చేసింది; నిత్యావసర వస్తువులైన కిరాణా, ఇంధనం, గ్యాస్ , రవాణా, విద్యుత్ ధరలను పెంచింది. వీటి బాధితుల్లో 80% హిందువులే.

10 శాతం సంపన్నులను మినహాయిస్తే బిజెపి ప్రభుత్వం దేశంలో 80% ఉన్న హిందువులలోని ప్రతి వర్గానికి ఆర్థికంగా హాని కలిగించింది. అయినప్పటికీ బీజేపీ తమ పార్టీ హిందూ అనుకూల పార్టీ అని చెప్పుకుంటోంది. కాని ఆచరణలో తన విధానాల ద్వారా బీజేపీ ఒక హిందూ వ్యతిరేక పార్టీ అని నిస్సందేహంగా నిర్ధారించబడింది. మన దేశాన్ని , మన ప్రజలను, కుల మత వివక్ష లేకుండా ఐక్యం చెయ్యాలి . .విద్యావంతులు, మేధావులు, దేశభక్తులు, పౌర సమాజ సమూహాలు ఈ ప్రయత్నంలో ఒక ముఖ్య భూమిక పోషించవలసిన అవసరముంది.

# ఏపీలో న్యాయబద్ధంగా ఎన్నికలు జరిగేనా?

- ఎన్నికల సంఘం ఆదేశాలను ఉల్లంఘిస్తున్న మంత్రులు
- వాలంటీర్లు పోలింగ్ బూత్ ఏజెంట్లుగా కూర్చోవాలంటూ వ్యాఖ్యలు
- పోస్టల్ బ్యాలెట్ ధర ఖాస్తులో వాలంటీర్ల ప్రమేయం ఎందుకో?
- ఎన్నికల్లో తమకు సహకరించేందుకు వలంటీర్లకు వందనమంటూ తాయిలాలు
- సమాంతర వ్యవస్థను సృష్టించి స్వీయ రాజకీయ ప్రయోజనాలు పొందుతున్న వైసిపీ

నీరుకొండ ప్రసాద్
9849625610



అవసరమైతే వాలంటీర్లు ఎన్నికల సమయంలో పోలింగ్ బూత్ ఏజెంట్లుగా కూర్చోవాల్సి ఉంటుందంటూ వాలంటీర్లు ఎన్నికల విధుల్లో ఉండరాదన్న ఎన్నికల సంఘం ఆదేశాలను మంత్రి దర్మాన ప్రసాదరావు ఉల్లంఘించారు. వలంటీర్లకు వందనం కార్యక్రమంలో మంత్రి మాట్లాడుతూ 80 ఏళ్లకు పైబడిన వృద్ధులకు,దివ్యాంగులకు ఎన్నికల్లో పోస్టల్ బ్యాలెట్ ఇస్తున్నారని, వాళ్లతో ఓటు వేయించే విషయంలో వాలంటీర్లు కీలకపాత్ర పోషించాలని కూడా మంత్రి వ్యాఖ్యానించారు.వాలంటీర్లకు సర్వీస్ రూల్స్ ఏవీ లేవని, వారు బూత్ ఏజెంట్లుగా ఉండేందుకు ఎలాంటి అభ్యంతరాలు ఉండవని అన్నారు. ఎవరికి ఓటు వేయాలో చెప్పాల్సింది మీరే కదా అంటూ వాలంటీర్లను ఉద్దేశించి వ్యాఖ్యానించారు మంత్రి. దీనికి ఎన్నికల సంఘం సమాధానం చెప్పాల్సి ఉంటుంది. పోలింగ్ ఏజెంట్లుగా వలంటీర్లను నియమించొద్దని ఎన్నికల కమిషన్ ఆదేశించినా ఖాతరు చెయ్యకుండా మంత్రి ధర్మాన మాత్రం వలంటీర్లే ఏజెంట్లని చెప్పడం పై ఎన్నికల సంఘం తీసుకొన్న చర్యలేమిటి? మన ప్రభుత్వంపై కోపమున్నవారు ఈవీఎంలను చూపిస్తూ వారే ఓటు నొక్కేయకుండా ఉద్యోగుల గురించి పరోక్షంగా వాలంటీర్లు గమనించాలి. వలంటీర్లు అంటేనే స్వచ్ఛంద సేవకులు. ఈ ప్రభుత్వం మళ్లీ రాకుంటే వేలాది గుండెలు ఆగిపోతాయి. ఈ విషయాన్ని గుర్తుంచుకోండి అని మంత్రి వ్యాఖ్యానించారు.వృద్ధులు, దివ్యాగులు పోస్టల్ బ్యాలెట్ ధర ఖాస్తులో వాలంటీర్ల ప్రమేయం లేకుండా సీఈవో ,డీఈవో,ఆర్వోలు చూడాలి. కానీ వలంటీర్లను ఎన్నికల విధులకు దూరంగా ఉంచాలనే నిబంధనలను అధికారపార్టీ నాయకులు యథేచ్ఛగా ఉల్లంఘిస్తున్నారు. ఎన్నికల్లో వలంటీర్ల వ్యవస్థను పెద్ద ఎత్తున ఉపయోగించుకొని గెలవాలని చూస్తుంది జగన్ ప్రభుత్వం. వలంటీర్లకు వందనం పేరుతొ వారిని సత్కరించి వారు ఎన్నికల్లో తమకు సహకరించేందుకు జగన్ ప్రభుత్వం రూ 392 కోట్లు ఖర్చు చేస్తుంది. అందులో భాగం గానే వారం రోజుల పాటు నియోజక వర్గ స్థాయిలో వైసిపి ఎమ్మెల్యేలు నగదు బహుమతులు అంద జేస్తున్నారు.జగన్మోసకారి మాయోపాయాలను ఎన్నికల సంఘం గుర్తించి చర్యలు చేపట్టక పోతే ప్రజాస్వామ్యానికి తల కొరివి పెట్టినట్లే. అధికార పార్టీ అక్రమాలను అడ్డుకోకుండా ఎన్నికల సంఘం బెల్లం కొట్టిన రాయిలా చోద్యం చూస్తే జగన్ రాక్షస రాజకీయాలకు పక్క తాళం వేసినట్లే. వలంటీర్లు అనే సమాంతర ప్రభుత్వ వ్యవస్థను సృష్టించి స్వీయ రాజకీయ ప్రయోజనాలు చక్కబెట్టుకొంటున్నారు.

ఆంధ్రప్రదేశ్ లో 2024 లో జరగనున్నసార్వత్రిక ఎన్నికలు స్వేచ్ఛాయుతంగా,న్యాయబద్ధంగా జరుగుతాయని ఇసుమంత కూడా ఆశించే పరిస్థితి లేదు .ఏపీ లో చట్టబద్ధమైన ఎన్నికల ప్రక్రియకు ఆదిలోనే హంసపాదు ఎదురైంది. ఓటర్ల నమోదు ప్రక్రియనే కనీ,విని ఎరుగని రీతిలో దేశంలోనే తప్పుల తడకగా రూపొందించి ఈసీ చరిత్ర సృష్టించింది. ఏపీలో ఈ సారి స్వేచ్ఛాయుత ఎన్నికల నిర్వహణ అనేది అతిపెద్ద సవాల్ గా మారుతుందని మాజీ ఎన్నికల సంఘం అధికారులు సైతం ఆందోళన వెలిబుచ్చుతున్నారు. పారదర్శక ఎన్నికల నిర్వహణ విషయంలో ఈసీ క్రియాశీలంగా వ్యవహరిస్తుందా అనేది సందేహాస్పదమే. పిల్లి గుడ్డిది అయితే ఎలుక ఎకసెక్కాలు ఆడినట్లు ఏపీలో ఎన్నికల సంఘం మొద్దు నిద్ర నటిస్తుంటే ప్రజాస్వామ్యాన్ని పాతరేస్తోంది అధికార పార్టీ. విచ్చల విడిగా దొంగ ఓట్లను నమోదు చేయిస్తూ ప్రత్యర్థి పార్టీల,సాను భూతి పరుల పేర్లను జాబితాల్లో నుంచి తీసిపారేసారు.రాజ్యాంగ బద్ధమైన ఓటు హక్కును కబళించడం అంటే సమాజ భవిష్యత్ ను ఘోరంగా హత్య చెయ్యడమే.స్వేచ్ఛగా,నిష్పక్ష పాతంగా ఎన్నికలు జరగాలని,పోలింగ్ కేంద్రాల స్వాధీనం ,బోగస్ ఓటింగ్ వంటివి చట్టబద్ధ మైన పాలనను, ప్రజాస్వామ్యాన్ని దెబ్బతీస్తాయి. అటువంటి అరాచకాలను,అక్రమాలను ఉక్కు పాదంతో అణచివేయాలని సర్వోన్నత న్యాయస్థానం ఎప్పుడో స్పష్టం చేసింది. సుప్రీం కోర్టు ఆదేశాల సారాంశం ఎన్నికల సంఘం అర్థం చేసుకోవాలి.ఎన్నికలు సక్రమంగా,నిష్పక్ష పాతంగా జరపడంలో ఈసి ఆ దిశగా చిత్తశుద్ధిని కనబరచాలి. లేకుంటే ఎన్నికల పవిత్రత యథారీతిన కరిమింగిన వెలగ పండుగానే మిగిలి పోతుంది.

ఎన్నికలు సజావుగా,స్వేచ్ఛగా,పారదర్శకంగా జరిగేటట్లు చూస్తామని చెప్పుకోవచ్చు. కానీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తూ ఉంటే న్యాయ బద్ధంగా,నిష్పక్ష పాతంగా,పారదర్శకంగా జరుగుతాయంటే అనుమానమే.324 అధికరణ ప్రకారం ఎన్నికలను స్వేచ్ఛగా,సక్రమంగా నిర్వహించడం ఎలక్షన్ కమిషన్ రాజ్యాంగబద్ధ కర్తవ్యం.జగన్మోహన్ రెడ్డి ప్రజాస్వామ్యానికి ప్రథమ శత్రువుగా పరిణమించారు. ప్రజాస్వామ్యాన్ని ఓడించి అయినా సరే తాను గెలిచి తీరాలనుకునే జగన్ రెడ్డి కుట్రలు,కుతంత్రాలు నెగ్గితే ప్రజాకాంక్షలు కడతేరిపోతాయి.

వచ్చే ఎన్నికల్లో ఓటమి భయంతో ప్రతిపక్షాల ఓట్ల తొలగింపుకు,దొంగ ఓట్ల నమోదు కు పాల్పడ్డారు.కావునా వలంటీర్లు సేవ చేస్తున్నది ప్రజలకు కాదు. వైసిపి కి సేవ చేస్తున్నారు.ఎన్నికలు ఏవైనా వాలంటీర్లు అధికారపార్టీ నాయకుల తరవున ప్రచారం దగ్గర నుండి,ఓటర్లకు డబ్బులు పంపిణీ వరకు వారే చక్కబెడుతున్నట్లు సమాచారం .గ్రామ స్థాయిలో వాలంటీర్లకు వున్న అధికారం సర్పంచులకు కూడా లేదు. అంతే కాదు సంక్షేమ పథకాలన్నీ జగన్ రెడ్డి ఇస్తున్నారని,మళ్ళీ జగన్ సియం అయితేనే పథకాలు అమలు అవుతాయని, ఇంటింటి ప్రచారం చేస్తున్నారు. జగన్ గెలవక పోతే ఇళ్లు,ఇళ్ల స్థలాలు రద్దు చేస్తారని లబ్దిదారులను బెదిరిస్తున్నారు. ప్రభుత్వ ఖర్చుతో పార్టీ జెండాలు మోయిస్తూ వారిని తమ రాజకీయ ప్రయోజనాలకు ఉపయోగించుకొంటూ ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారు.ఇంత అప్రజాస్వామిక విధానం ఏ రాష్ట్రంలోనూ లేదు.ప్రజా స్వామ్య బద్ధంగా సాగాల్సిన ఎన్నికల ప్రక్రియను కబ్జా చేసేలా నానా విధ అక్రమాలకు తెగపడుతున్నారు. వలంటీర్లు ప్రజాధనాన్ని జీతాలు తీసుకొంటూ పాలక పక్షానికి ఊడిగం చేయ్యడం సమర్థనీయం కాదు. ఏ విధంగా అయినా తిరిగి అధికారంలోకి రావాలన్నది సియం జగన్మోహన్ రెడ్డి ఏకైక లక్ష్యం.అందుకోసం అడ్డదారులు,అక్రమాలతో గెలవాలని చూస్తున్నారు . కావునా రాష్ట్రంలో వలంటీర్లు చేస్తున్న సేవ ఏమిటో ?ఆ సేవ ఎవరికి చేస్తున్నారో ?రాష్ట్రంలో వున్నది ప్రజాస్వామ్యమో?జగన్ రెడ్డి స్వామ్యమో ప్రజలే అర్థం చేసుకోవాలి.కావునా వలంటీర్లు ఇప్పటికైనా అనాగరిక,అరాచక, పనికిమాలిన పనులకు స్వస్తి పలికి ప్రజలకు సేవ చెయ్యడం పై దృష్టి పెట్టి,రాజకీయాలకు దూరంగా ఉంటే మంచిది.దుర్మార్గమైన ప్రభుత్వం అధికారంలో ఉండటం వలన ప్రతిపక్షాలు అత్యంత అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం వుంది.అట్లాగే ఆంధ్రప్రదేశ్ లో అత్యంత కీలకమైన ఓటర్ల జాబితా అంతా అక్రమాలు,లోపల పుట్ట. ఏ నియోజకవర్గంలో,ఏ పోలింగ్ కేంద్రంలో చూసినా చనిపోయిన వారి ఓట్లు,శాశ్వతంగా వలస వెళ్లిన వారు,ఒకటికి మించి ఓట్లు కలిగిన వారి పేర్లు జాబితాలో కొనసాగుతూనే వున్నాయి.మొదటి జాబితా నుండి తుది జాబితావరకు అవే తప్పులు కొనసాగితే అధికారులు జరిగిన తప్పులను ఎక్కడ సరిదిద్దినట్లు?2024 ఎన్నికలు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్ ను నిర్దేశించే అత్యంత కీలక ఎన్నికలు. ఇంతటి లోపభూయిష్టమైన ఓటర్ల జాబితాతో ఎన్నికలు జరిగితే మళ్ళీ అసమర్థులు,అరాచకులు,విధ్వంసకులు అధికారంలోకి వస్తే ఆంధ్రప్రదేశ్ పరిస్థితి ఏమిటి? ఏది ఏమైనా ఎన్నికలు సజావుగా,స్వేచ్ఛగా,పారదర్శకంగా జరిగేటట్లు చూస్తామని చెప్పుకోవచ్చు. కానీ రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను చూస్తూ ఉంటే న్యాయ బద్ధంగా,నిష్పక్ష పాతంగా,పారదర్శకంగా జరుగుతాయంటే అనుమానమే.

## నాణాలపై బ్యాంకులు ప్రజలకు అవగాహన కల్పించాలి

చినిగిన కరెన్సీ నోట్లపైన , పది రూపాయల నాణాలపైనా బ్యాంకులు ప్రజలను ఎడ్యుకేట్ చెయ్యాలి . మా చిన్నపుడు ఒక పంతులు చిల్లరకొట్టుకెళ్ళి , రూపాయి కాగితం ఇచ్చి ఏదో ఇయ్యమన్నాడు.ఆశెట్టి పంతులూ ఈనోటూ చెల్లదు , ఇంకొకటి ఇయ్యమన్నాడు.

ఆపంతులు ఈనోటు చెల్లదు అని రాసియ్యమన్నాడు . ఆశెట్టి ఆనోటు నంబరువేసి ఇదిచెల్లదు అని కాగితం మీద రాసి ఇచ్చాడు. ఈపంతులు ఈ విషయాన్ని కోర్టుదృష్టికి తీసుకెళ్లాడు. కోర్టు ఆ శెట్టికి ఎంతో జరిమానావేసింది. చెప్పొచ్చేదేమిటంటేచట్టంతెలియకుండా కరెన్సీ నోట్లన ం కానీ , కాయిన్స్ ను కానీ చెల్లవు అని అనకూడదు. ఈరొజు బజారుకెళ్లి పదిరూపాయలిచ్చి , ఏదన్నా ఇయ్యమంటే ఆవ్యాపారి టక్కున ఈనోటుచెల్లదు చెల్లదు , ఇంకొకటి ఇయ్యమంటాడు.

దానిమీద టేప్ అతికించిగాని , కొంచం చినిగిగాని ఉంట ది. చినిగింది కాబట్టే టేప్ అంటిస్తారు. ఇంకొకచోట చినిగి ఉంటది. కాగితానికి చినిగెలక్షణం ఉందికాబట్టి చినుగు తుంది . అంతమాత్రాన చెల్లదు అని ఎలా అంటారు ,? తరువాత పది రూపాయల కాయిన్ మన రాష్ట్రంలో అసలు తీసుకోవడంలేదు . ఎన్నిసార్లు షావుకారులతో గొడవలు పడాలి ?మన పక్కరాష్ట్రం ఒరిస్సా పోతే అన్ని పది రూపాయల నాణాలే ఇస్తుంటారు . అలాగె తమిళనాడు వెళ్తే చినిగిపోయిన కరెన్సీ నోటును ప్లాస్టిక్ కవర్లో పెట్టి ఇస్తారు. ఆనోటు నంబరు కనపడుతుంటే చాలు . రాష్ట్రప్రజలకు ఎందుకీ కష్టాలు ? ఇబ్బందులు ? మనజనం చైతన్యం లేని జనం అనుకోవలా !



ఆషావులవారితో ప్రతిరోజు తగాదానే ! బ్యాంకులకు జనాన్ని చైతన్యం చేసే భాధ్యతవుంది. కానీ వారు ఆపనిచె య్యటం లేదు. బ్యాంకులు షావులవారికి ఒక వార్నింగ్ ఇవ్వాలి. పదిరూపాయలు కాయిన్ ను తీసుకోము అన్నా , చినిగిననోట్లను తీసుకోము అన్న షావులవారిమీద చర్యలు తీసుకోవాలి. వాటి లైసెన్స్ రద్దుచెయ్యాలి .

లేకపోతే ఇదేమిటి ....పక్కరాష్ట్రాల్లో చెలామణి అయ్యే కాయిన్స్ , నోట్లు మనరాష్ట్రంలో ఎందుకు చెలామణి కావు ? ప్రభుత్వము తక్షణమె ఈవిషయం మీద ఒకప్రకటన చెయ్యాలి. వినియోగదారుడు యొక్కకష్టాలు తీర్చాలి. షావువాడు ఇది చెల్లదు అంటే వినియోగదారుని అవమానపరచినట్లే ! వినియోగదారుల సంఘాలుకూడా ఈవిషయాలపట్ల చొరవతీసుకుని సమస్యనుతీర్చాలి.

నార్నెవెంకటసుబ్బయ్య . 9290617819

## మహిళలను కార్యాలయానికి పిలుస్తారా?

ఢిల్లీ లిక్కర్ స్కాం కేసులో కేజ్రీవాల్ కు ఈడీ 7 సార్లు సమన్లు ఇచ్చింది. అయితే వాటి బేఖాతరు చేస్తూ వస్తున్న కేజ్రీవాల్ కేంద్రంపై రివర్స్ ఫైట్ కు దిగారు. కవిత కూడా ఈడీ మహిళలను కార్యాలయానికి పిలిచి విచారించడమేంటని.. సుప్రీంలో సవాలు చేసింది. దాన్ని అడ్డుగా పెట్టుకున్న కవిత ఆ తీర్పును బట్టి తాను సీబీఐ విచారణకు హాజరు అవుతానని ఇప్పుడు మెలిక పెట్టింది. ఈ నేపథ్యంలో కేంద్రం చేతిలో దర్యాప్తు సంస్థలు కీలుబొమ్మలుగా మారాయనే వాదనకు బలం చేకూరుతోంది. మొత్తంగా ఈ కేసులో ఏదో ఒక నిర్ణయం వెలువడేదాకా ఉత్కంఠ కొనసాగనుంది..బీజేపీ గేమ్ ప్లాన్ లో భాగమా? దీంతో ఇప్పుడైనా కవితను అరెస్ట్ చేస్తారా? లేదా? ఇదంతా బీజేపీ గేమ్ ప్లాన్ ) లో భాగమా అన్న ప్రశ్న తలెత్తుతోంది. ఇక తాజాగా బండి సంజయ్ స్వరం మార్చడంతో చాలా అనుమానాలే రేకెత్తుతున్నాయి. అసలు గతంలో ఎప్పుడూ కవితను అరెస్ట్ చేస్తామని బీజేపీ చెప్పలేదు. ఈడీ, సీబీఐలతో బీజేపీకి సంబంధాలుండవని బండి ఇప్పుడు చెప్పడం వెనుక కొత్త స్ట్రాటజీ ఏమైనా ఉందా అనే అనుమానాలు మొదలయ్యాయి మరోవైపు ఇప్పుడు కాని కవితను అరెస్ట్ చేస్తే.. బీఆర్ఎస్ కు సానుభూతి పవనాలు వీచడం ఖాయమనే టాక్ వినిపిస్తోంది. మొత్తానికి ఓ వైపు బీఆర్ఎస్–తో దోస్తీ లేదని చెబుతూనే.. మరోవైపు కమలనాథులు ఆడుతున్న



పొలిటికల్ డ్రామా చర్చనీయాంశంగా మారింది. ఢిల్లీ లిక్కర్ స్కామ్కే సులో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కు మరో బిగ్ షాక్ తగలనుంది. ఇటీవల సీబీఐ ఇచ్చిన నోటీసుల ప్రకారం కవిత సోమవారం సీబీఐ ముందు విచారణకు హాజరు కావాల్సి ఉంది. కానీ ఆమె విచారణకు రాలేనంటూ ట్విస్ట్ ఇచ్చారు. దీంతో న్యాయవిచారణకు దిగిన సీబీఐ అధికారులు.. లీగల్ అడ్వైస్ తీసుకొని తదుపరి కార్యాచరణకు దిగాలని భావిస్తున్నారు. అయితే ఈ ఎపిసోడ్ తో రాజకీయంగా ఎన్నో అనుమానాలు తెరపైకి వస్తున్నాయి. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కవితను ఈడీ విచారణ పేరుతో హడావుడి చేస్తే మరో రెండు నెలల్లో పార్లమెంట్ ఎలక్షన్స్ ఉన్న తరుణంలో ఇప్పుడు సీబీఐ నోటీసులతో హడావుడి చేయడం చర్చనీయాంశంగా మారింది.

సూర్య
విజయవాడ
మంగళవారం
27 ఫిబ్రవరి 2024




# జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామి వారి కుంభాభిషేకం

### పాల్గొనాల్సిందిగా మంత్రి సురేఖకు ఆహ్వానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని 12 ఏళ్ళకు ఓసారి జోగులాంబ అమ్మవారు, బాల బ్రహ్మేశ్వర స్వామి వారికి నిర్వహించే కుంభాభిషేకంలో పాల్గొనల్సిందిగా దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రివర్యులు కొండా సురేఖ ను సోమవారం సచివాలయంలో జోగులాంబ ఆలయ ఈవో పురేందర్ కుమార్, ప్రధానార్చకులు ఆనంద శర్మ మర్యాదపూర్వకంగా కలిసి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మంత్రిగారిని శాలువాతో సత్కరించి, అమ్మవారి తీర్థప్రసాదాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది, అర్చకులు పాల్గొన్నారు. అహోబిలం రుదద్రంలో పారువేట ఉత్సవం కర్నూలు జిల్లా అహోబిలంలోని రుదద్రం గ్రామంలో కాకతీయ ప్రతాపరుద్రుని కాలంలో నిర్మించిన దేవాలయంలో కొలువై ఉన్న నరసింహస్వామి వారికి ఇక నుంచి ప్రతి యేటా పారువేట ఉత్సవం లో భాగంగా తెలంగాణ ప్రభుత్వం పట్టు వస్త్రాలు సమర్పించాల్సిందిగా అహోబిలం పీఠాధిపతి నుంచి ఆహ్వానం అందింది. ఈ ఉత్సవంలో భాగంగా ఫిబ్రవరి 28న ప్రభుత్వం తరవున స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించాల్సిందిగా దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ గారిని కలిసి జోగులాంబ ఆలయ ఈవో, ఇతర అధికారులు, అర్చకులు ఆహ్వానించారు.



# ప్రభుత్వ జోక్యం లేని సమాజం కావాలి

- అందుకు పదేళ్లుగా పోరాడుతున్నాను ● రానున్న ఐదేళ్లల్లో ఈ జోక్యాన్ని పూర్తిగా తగ్గించేలా చూస్తా
- వికసిత్ భారత్‌కు పేదలు, రైతులు, యువత, మహిళలు మూల స్తంభాలు ● భవిష్యత్తులో దేశ అభివృద్ధికి టెక్స్‌టైల్స్ రంగం కీలకం ● ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుంది
- అతిపెద్ద టెక్స్‌టైల్స్ ఈవెంట్-2024ను ప్రారంభించిన ప్రధాని మోడీ

డిల్లీ: దేశంలోని అతిపెద్ద టెక్స్టైల్స్-2024 ఈవెంట్ను దిల్లీలోని భారత మండపం వేదికగా ప్రధాని నరేంద్రమోదీ ( సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి 100 దేశాల నుంచి మూడు వేల మందికి పైగా ఎగ్జిబిటర్లు, కొనుగోలుదారులు, 40 వేల మంది వాణిజ్య సందర్శకులు హాజరయ్యారు. ఈసందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. టెక్స్టైల్స్ రంగం భవిష్యత్తులో దేశ అభివృఎద్ధికి కీలకంగా మారనుందన్నారు. దేశానికి స్వాతంత్ర్యం వచ్చి 2047 నాటికి వందేళ్లు పూర్తవుతుంది. అప్పటికి భారత్ అభివృఎద్ధిలో టెక్స్టైల్స్ రంగం కీలకపాత్ర పోషించనుంది. ఈ లక్ష్యాన్ని చేరుకునేందుకు కేంద్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందించేందుకు సిద్ధంగా ఉంది. 2014 భారత్ టెక్స్టైల్స్ మార్కెట్ విలువ రూ.7 లక్షల కోట్ల కంటే తక్కువగా ఉంది. ప్రస్తుతం అది రూ. 12 లక్షల కోట్లకు చేరుకుంది. మరి కొన్నేళ్లలో దేశాన్ని వికసిత్ భారత్‌గా మార్చాలని కేంద్రం సంకల్పించింది అని మోదీ పేర్కొన్నారు. వికసిత్ భారత్కు పేదలు, రైతులు, యువత, మహిళలు ముఖ్య స్తంభాలని అన్నారు. వీరితో భారత్ టెక్స్టైల్స్ రంగం ముడిపడి ఉందన్నారు. అందువల్ల ఈ కార్యక్రమం మనందరికీ ఎంతో ముఖ్యమైందని మోదీ పేర్కొన్నారు. తాను ఎలాంటి సమాజాన్ని చూడాలనుకుంటున్నారో ప్రధాని ఈసందర్భంగా వెల్లడించారు. ప్రభుత్వ జోక్యం తక్కువగా ఉన్న సమాజాన్ని సృఎష్టించడమే తన లక్ష్యమని తెలిపారు. ఇది ప్రజల శ్రేయస్సుకు ఉత్ప్రేరకంగా పనిచేస్తుందన్నారు. అందుకు పదేళ్లుగా పోరాడుతున్నానని.. రానున్న ఐదేళ్లల్లో ఈ జోక్యాన్ని పూర్తిగా తగ్గిస్తానని మోదీ హామీ ఇచ్చారు.



# తెలంగాణ ఉద్యమంలో కార్మికులది కీలక పాత్ర

### సింగరేణి ఉద్యోగులకు కోటి రూపాయల ప్రమాద బీమా పథకం ఆవిష్కరణ కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: తెలంగాణ ఉద్యమ సమయంలో సింగరేణి కార్మికులు కీలకపాత్ర పోషించారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.తెలంగాణ ఏర్పడిన తరువాత సింగరేణి కార్మికులు నిర్లక్ష్యానికి గురయ్యారని, సింగరేణిని ప్రయివేటుపరం చేయడాన్ని బీఆరెస్ అడ్డుకోకపోగా ప్రోత్సహించిందన్నారు. సోమవారం ఆయన సింగరేణి కార్మికులకు ప్రమాద బీమా పథకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... గత పాలకులు సృఎష్టించిన సమస్యలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామని, రాష్ట్రంలో పేదలకు ఉపయోగపడే పనులు చేస్తూ ముందుకెళుతున్నామని, రాష్ట్రం ఏర్పడిన కొత్తలో ఏడాదికి రూ.6వేల కోట్లు అప్పులు చెల్లించేదన్నారు. పదేళ్లలో ఏడాదికి రూ.70వేల కోట్లు కట్టాల్సిన పరిస్థితి తెచ్చారు.మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని కేసీఆర్ చేతిలో పెడితే.. రూ.70వేల కోట్లు చెల్లించాల్సిన పరిస్థితికి దివాళా తీయించారు.
ఇంత ఆర్థిక సంక్షోభంలో ఉన్నా ప్రతీ నెలా మొదటి తారీఖునే ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నాం. మార్చి 31లోగా రైతు బంధు ఇస్తామని చెబుతున్నా... నిస్సిగ్గుగ్గా బీఆరెస్ మమ్మల్ని విమర్శిస్తోంది. ఆర్థిక నియంత్రణ పాటిస్తూ.. అన్ని వర్గాలను సంతృఎప్తిపరిచేలా మా ప్రభుత్వం బడ్జెట్ ఖర్చు చేస్తోంది. మమ్మల్ని అభినందించాల్సింది పోయి.. కేసీఆర్, కేటీఆర్, హరీష్ అబద్దాలు చెబుతున్నారు. ఇది నలుగురి ఘోషనే తప్ప వాళ్ల పార్టీ వాళ్లు కూడా ఆమోదించడం లేదు.మేం ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం హామీలు నెరవేర్చే దిశగా ముందుకు వెళుతున్నాం.ఉద్యోగ నియామకాల్లో చిక్కు ముడులు విప్పుతూ 60 రోజుల్లో 25 వేల ఉద్యోగాలు భర్తీ చేసాం..నిర్లక్ష్య ధోరణితో బీఆరెస్ గాలికి వదిలేస్తే మేం నియామకాయాలు చేపట్టాం. మార్చి 2న మరో 6వేల పైచిలుకు ఉద్యోగాలు భర్తీ చేయబోతున్నాం. మీరు ఎక్కడికక్క వదిలేసిన సంసారాన్ని మేం చక్కదిద్దుతున్నాం. మేడిగడ్డ కుంగింది.. అన్నారం పగిలింది అంటుంటే... మేడిగడ్డలో నీళ్లు అన్నారంలో పోయాలని హరీష్ అంటున్నారు..హరీష్ మెదడు ఉండి మాట్లాడుతున్నారా? ఎలా కుంగిపోయిందో సమాధానం చెప్పరు. చూసొద్దామంటే రారు. బీఆరెస్ పాలనలో నీళ్ల ముసుగులో నిధుల దోపిడీ జరిగింది. కృఎష్ణా జలాలపై వాళ్లు మళ్లీ అవే అబద్దాలు చెబుతున్నారు. ఈ వేదికగా బీఆరెస్, బీజేపీ లకు సవాలు విసురుతున్నా. మీ 2014, 2018 ఎలక్షన్ మేనిఫెస్టో.. 2023లో మా ఆరు గ్యారెంటీల హామీలపై ప్రత్యేక శాసనసభ సమావేశాలు పెట్టి చర్చిద్దాం.ఇందుకు బీఆరెస్, బీజేపీ సిద్ధమా?బీఆరెస్, బీజేపీ.. కాంగ్రెస్ పై అక్కసు వెళ్లగక్కుతున్నాయి. మూడోసారి మోదీని ప్రధాని చేస్తే ఏం చేస్తారు? రైతులను కాల్చి చంపుతారా?కేంద్ర మంత్రిగా ఉండి తెలంగాణ కు కిషన్ రెడ్డి ఏం చేశారు?

**హైదరాబాద్‌లో వరదలు వచ్చినవుడు నిధులు తెచ్చారా?**
**మీకు కేసీఆర్‌కు తేడా ఏం లేదు**

ఏ ముఖం పెట్టుకుని ఎన్నికల్లో ఓట్లు అడుగుతారు?అంటూ నిలదీశారు. మంగళవారం సాయంత్రం 5గంటలకు 200 యూనిట్ల ఉచిత కరెంటు, రూ.500 గ్యాస్ పథకాలను ప్రారంభిస్తున్నామని, మిమ్మల్ని ఆహ్వానించినా ఎందుకు రావడంలేదన్నారు. బాధ్యత లేకుండా బీజేపీ, బీఆరెస్ ప్రజల్ని మభ్యపెట్టే ప్రయత్నం చేస్తున్నాయని,రాజకీయ కాంక్షతో ఎన్నికల్లో లబ్ది పొందాలనే దురాశ తప్ప బీజేపీ, బీఆర్ కు వేరే ఆలోచనలేదన్నారు.బరువు, బాధ్యతతో ప్రజలకు సేవచేస్తున్నాం, శక్తినంతా కూడదీసుకుని ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుతున్నాం, మమ్మల్ని ప్రశ్నించే హక్కు బీజేపీ, బీఆరెస్ కు లేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు.

# మాల్దీవుల్లో భారత సైనికులు లేరు

- మయిజ్జు అన్నీ అబద్ధాలే చెపుతున్నారు
- మాల్దీవుల దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి అబ్దుల్లా షాహిద్

మాలే: మాల్దీవుల్లో వందలాది మంది భారత సైనికులు ఉన్నారంటూ అధ్యక్షుడు మహమ్మద్ మయిజ్జు చేసిన ఆరోపణలను ఆ దేశ విదేశాంగ శాఖ మాజీ మంత్రి అబ్దుల్లా షాహిద్ కొట్టిపారేశారు. తమ దేశ భూభాగంలో సాయుధులైన విదేశీ సైనికులెవరూ లేరని స్పష్టం చేశారు. ఎన్నికల సమయంలో చేసిన ఆరోపణలకు ఆధారాలు చూపించలేకే మయిజ్జు ఇలాంటి అబద్ధాలు చెబుతున్నారని తెలిపారు. 100 రోజుల పాలనలో అనేక అసత్యాలు ప్రచారం చేశారని.. అందులో ఇదొకటని విరుచుకుపడ్డారు. గతంలో అధికారంలో ఉన్న మాల్దీవియన్ డెమోక్రటిక్ పార్టీ వల్లే అనేక మంది భారత సైనికులు దేశంలోకి ప్రవేశించారని ఎన్నికల సమయంలో మయిజ్జు ప్రచారం చేశారు. ఇదే నినాదంతో ఆయన ప్రజలను రెచ్చగొట్టి ఓట్లు పొందే ప్రయత్నం చేశారని ఎండీపీ తెలిపింది. కానీ, ఇండియాతో అలాంటి ఒప్పందాలు కుదిరినట్లు అధికారంలోకి వచ్చాక నిరూపించలేకపోతున్నారని తాజాగా అబ్దుల్లా షాహిద్ అన్నారు. ప్రజల విశ్వాసం కోల్పోతామనే భయంతోనే మయిజ్జు పదే పదే అబద్ధాలు వల్లెవేస్తున్నారని చెప్పారు. చైనాకు అనుకూల వ్యక్తిగా పేరున్న మహమ్మద్ మయిజ్జు అధికారంలోకి వచ్చిన తర్వాత నుంచి భారత్, మాల్దీవుల మధ్య దూరం పెరిగిన విషయం తెలిసిందే. తమ దేశంలోని మూడు వైమానిక స్థావరాల్లో ఒకదానిలో విధులు నిర్వర్తిస్తోన్న బలగాలు మార్చి 10లోగా, మిగతా రెండు స్థావరాల్లోని దళాలు మే 10నాటికి వైదొలుగుతాయని మయిజ్జు ఇటీవల వెల్లడించారు. భారత్కు చెందిన 80 మందితో కూడిన సైన్యం ప్రస్తుతం అక్కడ ఉంటోంది. భారత్ సహకారంతో ఏర్పాటు చేసిన రాడార్ స్టేషన్లు, నిఘా విమానాల నిర్వహణ బాధ్యతలు చూస్తోంది.

# రమణ దీక్షితులుపై వేటు

తిరుమల.. తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) గౌరవ ప్రధాన అర్చకులు రమణ దీక్షితులుపై పాలకమండలి వేటువేసింది. టీటీడీ నుంచి ఆయనను తప్పిస్తున్నట్లు ప్రకటించింది. ఈమేరకు సోమవారం టీటీడీ చైర్మన్ కరుణాకర్ రెడ్డి ఓ ప్రకటన విడుదల చేశారు. టీటీడీ, ప్రభుత్వం, అహోబిలం మఠం, అర్చకులు, జీయ్యర్లపై రమణ దీక్షితులు తీవ్ర వ్యాఖ్యలు చేశారని చైర్మన్ చెప్పారు. రమణ దీక్షితులు వ్యాఖ్యలపై సోమవారం జరిగిన పాలకమండలి సమావేశంలో చర్చ జరిగిందని తెలిపారు.

# చరిష్మా కలిగిన నేత రేవంత్ రెడ్డి

- తెలంగాణకు ఉజ్వలమైన భవిష్యత్తు ● రాష్ట్రంలో ఇక తిరుగులేని కాంగ్రెస్ పార్టీ ● టిపిసిసి నుంచి సీఎం దాకా మాది అదే అభిప్రాయం ● హై కమాండ్ వద్ద కూడా ఏనాడో తేల్చి చెప్పాం ● టిపిసిసి సీనియర్ ఉపాధ్యక్షుడు, దివంగత కేంద్ర మంత్రి జైపాల్ రెడ్డి సన్నిహితులు ఉద్దమర్రి నరసింహారెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి నాయకత్వంలో తెలంగాణకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉన్నదని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ ఉపా. ధ్యక్షులు పి. నరసింహారెడ్డి (ఉద్దమర్రి) పేర్కొన్నారు. దీనికి సంబంధించి ఆయన పలు కారణాలను విశ్లేషించారు. పెద్ద ఎత్తున జనాకర్షణ కలిగిన యువ నేతగా రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాల నాయకత్వం చేపట్టడానికి అర్హుడనే తాను కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గానికి సైతం లిఖితపూర్వకంగా లేఖ కూడా ఇచ్చిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అంతటి చర్మిష్మా కలిగిన నేత కాబట్టే వేల్లానుకున్న భారత రాష్ట్ర సమితి పార్టీని మరియు భారతీయ జనతా పార్టీని పక్కకు నెట్టి కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకు రాగలిగారని చెప్పారు. బ్రహ్మాండమైన నైపుణ్యతతో కూడిన లక్షణాలు కలిగిన నేత రేవంత్ రెడ్డి అని చెప్పారు. ఇతర పార్టీలు లేదా ఇతర శక్తులు సంధించే ఎలాంటి సవాళ్లకైనా , ఆరోపణలకైనా సమాధానం ఇచ్చి తిప్పుకొట్టగలిగే సామర్థ్యం రేవంత్ రెడ్డికి ఉందన్నారు. అన్ని అంశాలపై సమగ్రమైన విశ్లేషణ మరియు లోతైన పరిజ్ఞానం ఉండడం రేవంత్ రెడ్డికి ప్లస్ పాయింట్ అని చెప్పారు.
అన్ని భాషలపై కూడా రేవంత్ రెడ్డికి మంచి పట్టు ఉన్నదని అన్నారు. అన్ని రకాల ప్రజలకు తన సందేశాన్ని మనోభావాలను చాటి చెప్పగల చతురుడని అన్నారు. కొత్త వాళ్లను పార్టీలోకి ఆకర్షించగలిగే శక్తి యుక్తులు ఉన్నవాడని, ఎలాంటి వ్యక్తినైనా ఎదిరించి నేర్పించ గలిగిన గట్స్ ఉన్న అరుదైన నేత రేవంత్ రెడ్డి అని చెప్పారు. ఆకర్షణ కలిగిన బలమైన తిరుగులేని నేత కావడం వల్లనే మల్కాజ్గిరి లోక్సభ నియోజకవర్గం నుంచి ఏడు అసెంబ్లీ సెగ్మెంట్లలో 3 లక్షల ఓట్లతో విజయం సాధించిన విషయాన్ని ఉద్దమర్రి నరసింహారెడ్డి గుర్తు చేశారు.
ఇదిలా ఉండగా పలువురు తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి పేరును ప్రతిపాదించే సమయంలో వ్యతిరేకించినప్పటికీ, సీనియర్ కాంగ్రెస్ నేత మరియు దివంగత కేంద్ర మంత్రి సూదిని జైపాల్ రెడ్డికి అత్యంత సన్నిహితులైన ఉద్దమర్రి నరసింహారెడ్డి మాత్రం రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచారు. అంతేకాకుండా అప్పటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర ఇన్చార్జి మాణిక్యం ఠాగూర్ కు లిఖితపూర్వకంగా సైతం లేఖ ఇచ్చారు. ఎందుకు రేవంత్ రెడ్డిని టి పి సి సి అధ్యక్షుడిగా నియమించాలో కూడా అందులో చాలా లోతుగా ఘాటుగా విశ్లేషించి కాంగ్రెస్ పార్టీ పట్ల నరసింహారెడ్డి నిబద్ధతను అంకితభావాన్ని చాటుకున్నారు. అప్పట్లో నరసింహారెడ్డి లిఖితపూర్వకంగా లేకపోవడం ఎంతో ప్రాధాన్యతను సంతరించుకుంది. టిపిసిసి అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీ అధిష్టాన వర్గం



నియమించడంలో ఈ లేఖ కూడా ఎంతగానో ఉపయుక్తమైంది. రాష్ట్ర కాంగ్రెస్ పార్టీలో అనేక విధాలుగా హోదాలలో పనిచేసి సుదీర్ఘ సేవలు అందించిన నరసింహారెడ్డి లేఖ రాసిన నేపథ్యం అప్పట్లో సంచలనం సృఎష్టించింది. పలు సందర్భాలలో ఎంపీ టికెట్ కానీ, ఎమ్మెల్యే టికెట్ కానీ వచ్చినట్టే వచ్చి దురదృఎష్టవశాత్తువశాత్తు మిస్ అయినప్పటికీ ఆయన కాంగ్రెస్ పార్టీకే సేవలు అందిస్తూ వచ్చారు. అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ నుంచి కూడా టిఆర్ఎస్ లో చేరేందుకు పెద్ద ఆఫర్ వచ్చినప్పటికీ సున్నితంగా నరసింహారెడ్డి తిరస్కరించారు.
కష్టమైన, నష్టమైన నమ్ముకున్న సిద్ధాంతానికి కట్టుబడి ఉన్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం నరసింహ రెడ్డి వైఖరిని ప్రశంసించింది. ఇదే విషయమై రేవంత్ రెడ్డికి మద్దతుగా నిలిచిన నరసింహారెడ్డి లేఖ అంశం అప్పుడు, ఇప్పుడు కూడా నిరంతరం గా గౌరవప్రదమైన, ఎంత ప్రాధాన్యత కలిగిన విషయంగా మారడం విశేషం.

# విద్యతోటే అభివృద్ధి

- పేద కుటుంబాలకు విద్యను అందించాలి ● మెగా డీఎస్సీ ప్రకటించి 25వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి ● టెట్ నిర్వహించాలి ● నిరుద్యోగుల విద్యా శాఖ కమిషనర్ కార్యాలయం ముట్టడి కార్యక్రమంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మెగా డీయస్సీ ప్రకటించి 25 వేల పోస్టులు భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. డీయస్సీతో పాటు టెట్ నిర్వహించాలని డిమాండ్ చేస్తూ వేలాదిమంది నిరుద్యోగులు విద్యాశాఖ కమిషనర్ కార్యాలయాన్ని ముట్టడించారు. టీచర్ పోస్టులు భర్తీ చేయాలి పాఠశాలలో పటిష్టం చేయాలి అంటూ నినాదాలు ఇచ్చారు. డీయస్సీలో 6000 కాదు 25 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యకులు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. వివిధ జిల్లాల నుంచి నిరుద్యోగులు పెద్ద ఎత్తున కదిలి వచ్చారు. ఈ ఆందోళనకు రాష్ట్ర నిరుద్యోగ జేఏసీ చైర్మన్ నీల వెంకటేష్ నాయకత్వం వహించగా.. సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ సమన్వయం చేశారు. ఈ సందర్భంగా ఆర్. కృష్ణయ్య నిరుద్యోగుల ఉద్దేశాలు ప్రసంగిస్తూ ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మెగా డీఎస్సీ ప్రకటించడం హర్షించ దగ్గ విషయం. కానీ కూడా నోటిఫికేషన్ విడుదల చేయాలి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి టీచర్ పోస్టులు సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. మెగా డీయస్సీ ప్రకటించక ముందే నిరుద్యోగ సంఘాలు, బి.సి సంఘాలు, ఉపాధ్యాయ సంఘాలలో చర్చలు జరిపి ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తారు.. ఇటీవల పత్రికలలో 10 – 11 వేల టీచర్ పోస్టులు భర్తీ చేస్తామని ప్రకటిస్తున్నారు. ఇది సరికాదు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని టీచర్ పోస్టులు భర్తీ చేయాలని విజ్ఞప్తి. చేశారు.
ప్రభుత్వ పాఠశాలలో 25 వేల టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నట్లు కమిటీ రిపోర్టులో పేర్కొంది.24 వేలకు పైగా టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నవని ఉపాధ్యాయ సంఘాలు తెలువుతున్నాయి. అలాగే 10వేలమంది సెకండరీ గ్రేడ్ టీచర్ల స్కూల్ టీచర్లకు అసిస్టెంట్ ప్రమోషన్లు ఇస్తే ఇంకో 10వేల పోస్టులు వస్తాయి.గత 10 సంవత్సరాల కాలం నుంచి దాదావు 6వేలకు పైగా పాఠశాలలు మూసివేశారు. వీటిలోని టీచర్ పోస్టులు భర్తీ చేయాలి. 16 వేల విద్యా వాలంటీలను రెండు సంవత్సరాల క్రితం నియమించారు. ఇప్పుడు కూడా 22 వేల స్పెషల్ టీచర్లు నియమించడానికి ఆర్థిక శాఖ 5 నెలల క్రితం ఆమోదించింది. టీచర్ పోస్టులు ఖాళీగా లేకపోతే ఈ స్పెషల్ టీచర్లు ఎందుకు?. వాస్తవంగా ఎన్ని ఖాళీలు యున్నవి లెక్కించాలని, గత 10 సంవత్సరాల కాలంలో ఎంత మంది రిటైర్ అయ్యారు? ఎంత మంది ప్రమోషన్లు పొందారు. ఇతర కారణాలతో ఎన్ని ఖాళీలు ఏర్పడ్డాయి. లెక్కించి భర్తీ చేయాలని అన్నారు.. టీచర్ పోస్టులు భర్తీ చేయకపోవడంతో 16 వేల పాఠశాలలో ఇంగ్లీష్, మథ్స్, సైన్స్ పాఠాలు చెప్పేవారు లేరు. విద్యార్థులుకు ఈ సబ్జెక్టులో విషయ పరిజ్ఞానం లేక చదువులల్లో వెనుకబడి పోతున్నారు. విద్యా ప్రమాణాలు దిగ జారిపోతున్నాయి. దీనిలో బేసిక్ విషయ పరిజ్ఞానం లేక జాతీయ పరీక్షలలో పోటీలో ఇంజనీరింగ్, మెడిసిన్, తదితర పోటీపరీక్షలలో ఇతర రాష్ట్రాలతో పోటీ పడలేకపోతున్నారని అన్నారు.టీచర్ పోస్టుల భర్తీని నిరుద్యోగులకు ఉద్యోగం ఇస్తున్నామనే బడ్జెటు ఖర్చు అవుతుందని కోణంలో చూడరాదు. పూర్తి స్థాయి టీచర్ పోస్టులు భర్తీ చేస్తే ప్రభుత్వ పాటశాల వ్యవస్థను బలోపేతం చేస్తే ద్యాప్రమాణాలు పెరిగి విద్యార్థులు భవిష్యత్తులో గొప్ప నైపుణ్యం గల మానవ వనరులుగా సమాజాభివృద్ధికి తోడ్పడుతారని కృష్ణయ్య పేర్కొన్నారు.

# బండి సంజయ్‌పై మంత్రి పొన్నం ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ పై మంత్రి పొన్నం ప్రభాకర్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. సోమవారం సిద్దిపేట జిల్లా, హుస్నాబాద్ మార్కెట్ యార్డులో పొద్దుతిరుగుడు గింజల కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన అనంతరం మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో ఏం అభివృఎద్ధి చేశారో బండి సంజయ్ చెప్పాలన్నారు. మతపరమైన అంశాలతో ఓట్లు అడగడం కాదని.. ప్రజాస్వామ్యంగా ఓట్లు అడగాలన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని, ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు బీజేపీ ప్రజాహితం పేరిట యాత్రలు చేస్తోందని విమర్శించారు. 48 గంటల వ్యవధిలో ఇచ్చిన హామీలలో మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం, రూ. 10 లక్షల ఆరోగ్య భీమా ప్రకటించిన ఘనత తమదేనన్నారు. రేపు (మంగళవారం) 27వ తేదీన చేవెళ్లలో రూ. 500 కు గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథకాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. ప్రియాంక గాంధీ చేతుల మీదుగా ప్రారంభిస్తున్నారన్నారు. మేము గ్యాస్ సిలిండర్ 500 రూపాయలకు ఇస్తున్నామని, కేంద్రం నుంచి 500 రూపాయల రిఫండ్ ఎప్పుడు ఇస్తారో బండి సంజయ్ చెప్పాలని మంత్రి పొన్నం ప్రభాకర్ డిమాండ్ చేశారు.

# ఎంపీగా పోటీ చేసి తీరుతా: వీహెచ్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వచ్చే లోక్ సభ ఎన్నికల్లో ఎంపీగా పోటీ చేస్తానని మాజీ ఎంపీ, సీనియర్ కాంగ్రెస్ నాయకుడు వీ.హన్మంతారావు స్పష్టం చేశారు. సోమవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఖమ్మంలో చాలా సంవత్సరాలుగా పని చేస్తు,న్నా. ఖమ్మం ప్రజలపై జరిగిన ప్రతి అన్యాయానికి వ్యతిరేకంగా పోరాటం చేశాను. ఖమ్మం నుండి పోటీ చేయాలని అక్కడి క్యాడర్ నాకు అడుగుతున్నారు పార్టీ కోసం నా కంటే ఎక్కువ కష్టపడ్డ వాళ్ళు ఉన్నారా? ఇండియాలో నాకంటే ఎక్కువ తిరిగే నాయకుడు ఉన్నారా? రేవంత్ పై నాకు నమ్మకం ఉంది. నేనేం తప్పు చేశాను. నన్ను ఎందుకు పక్కన పెట్టారు. కొత్తగా వచ్చిన వాళ్ళు టికెట్లు అడిగితే నా లాంటి సీనియర్ల పరిస్థితి ఎంటి?గత ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులన్నీ తొలగించాలి. లాస్ట్ టైం కూడా నాకు అన్యాయం జరిగింది. మోదీకి సముద్రం లోపలికి వెళ్లి పూజలు చేయడానికి టైం ఉంది కానీ మణిపూర్ వెళ్ళడానికి టైం లేదు. ఏం ఉద్ధరించారని సంకల్ప యాత్ర చేస్తున్నారు..రాముడ్ని మేమే పుట్టించామని సెంటిమెంట్ రెచ్చగొడుతున్నారు దేవుడి పేరుపై ఓట్లు సంపాదించాలని బీజేపీ ప్రయత్నిస్తోంది అని వీహెచ్ విమర్శించారు.

# బీజేపీది అనవసర రాద్ధాంతం: జగ్గారెడ్డి



తెలంగాణ బ్యూరోప్రతినిధిః రానున్న లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ ఎంపీ టికెట్‌పై సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే జగ్గారెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. తనకు టికెట్ కావాలనుకుంటే ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డిని అడుగుతానని అన్నారు. బీజేపీ తనపై అనవసర ఆరోపణలు చేస్తోందని విమర్శించారు. బీజేపీలో చాలా మంది షార్ట్ కట్ నేతలే ఉన్నారన్నారు. ఆ పార్టీ నేతల చరిత్రంతా తనకు తెలుసని అన్నారు. ఎమ్మెల్యేగా గెలిస్తే ఒక్క రోజే సంతోషంగా ఉండేవాడినని.. ప్రస్తుతం రోజంతా సంతోషంగా ఉంటున్నట్లు కామెంట్స్ చేశారు.

# హరీశ్ రావు వ్యాఖ్యలు హాస్యాస్పదం

తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మంత్రి హరీశ్ రావు ఉచిత సలహాలతో రాసిన లేఖ హాస్యాస్పదం గా ఉందని తెలంగాణ కాంగ్రెస్ సీనియర్ ఉపాధ్యక్షుడు నిరంజన్ అన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన గాంధీ భవన్‌లో మీడియాతో మాట్లాడారు. ఇదే లేటర్ కెసీఆర్ కి రాసే దైర్యం ఎప్పుడు ఐనా చేశావా హరీశ్ రావు అని ప్రశ్నించారు. బస్ లో రద్దీ పెరగటం, 2 వెల బస్ లు కొనమంటం లోనే .. మా ఉచిత బస్ ప్రయాణం సక్సెస్ అయింది అని ఒప్పుకుంటే, 2019 అక్టోబర్ 4 నుండి 25 రోజుల పాటు ఆర్టీసీ సిబ్బంది సమ్మె చేసినప్పు.. మీరు ఎంత కటినం గా వ్యవహరించారు గుర్తు చేసుకోండి అని చురకలంటించారు. సమ్మె విరమణ తరువాత 2 రోజులు ఉద్యగం లో జాయిన్ అవ్వనేవ్వలేదు... సమ్మె కంటిన్యూ చేస్తే ఉద్యోగాలు పోతాయి అంటూ చేసినా బెదిరింపులు గుర్తు తెచ్చుకోండి.ప్రభుత్వం నుండి దిగిపోయ్యే అప్పుడు... ఏ రకంగా ఖజానా కాలి చేసి వెళ్ళారో అందరికీ తెలుసు. మళ్ళీ ఏ మొఖం పెట్టుకొని ఈ సలహాలు ఇస్తున్నారు హరీష్ రావు అని ఆగ్రహం వ్యక్తం చేశారు.

# పాలస్తీనా ప్రధాని రాజీనామా

- యుద్ధం వేళ మొహమ్మద్ శతాయే రాజీనామా చర్చనీయాంశం
- హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యం కలచి వేసిందని శతాయే ప్రకటన
- రాజీనామా పత్రాన్ని దేశ అధ్యక్షుడికి అందించానని వెల్లడి

గాజా : పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే రాజీనామా చేశారు. గాజాతో పాటు వెస్ట్ బ్యాంకులో హింస తీవ్రతరమవుతోన్న నేపథ్యంలో తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. అధ్యక్షుడు మొహమూద్ అబ్బాస్కు రాజీనామా లేఖను అందజేశారు. గాజా స్ట్రిప్పై దురా క్రమణకు సంబంధించి చోటుచేసుకుంటున్న పరిణామాలు వెస్ట్బ్యాంక్, జెరుసలేంలలో హింసాత్మక ఘటనలు తీవ్రతరమైన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకున్నా. రాజీనామాను అధ్యక్షుడికి అందజేశాను అని పాలస్తీనా ప్రధానమంత్రి మొహమ్మద్ శతాయే పేర్కొన్నారు. హమాస్కు వ్యతిరేకంగా ఇజ్రాయెల్ చేస్తోన్న పోరు ముగిసిన తర్వాత.. ఇక్కడ రాజకీయ ఏర్పాట్ల గురించి పాలస్తీనియన్లలో ఒక ఏకాభిప్రాయం ఏర్పడటానికి వీలుగా తాను రాజీనా మా చేస్తున్నట్లు చెప్పారు. అయితే, రాజీనామా ఆమోదంపై అధ్యక్షుడి నుంచి ఇంకా ప్రకటన వెలువడలేదు. పాలస్తీనా ఇన్వెస్టిమెంట్ ఫండ్ ఛైర్మన్గా ఉన్న మొహమ్మద్ ముస్తఫాను నూతన ప్రధానిగా నియమించే అవకాశం ఉందని తెలుస్తోంది. యుద్ధం ముగిసిన తర్వాత గాజా ప్రాంతాన్ని పాలించే రాజకీయ వ్యవస్థ నిర్మాణంపై ఇప్పటికే ప్రయత్నాలు మొదలైనట్లు తెలుస్తోంది. ఇందుకోసం పాలస్తీనా అథారిటీని పునర్వ్యవస్థీకరించాలని అమెరికా భావిస్తోందనే వార్తలు వినిపిస్తున్నాయి. ఇదే అంశంపై పాలస్తీనా అధ్యక్షుడిపై అగ్రరాజ్యం నుంచి తీవ్ర ఒత్తిడి ఉందనే వాదన ఉంది. పాలస్తీనా అథారిటీలో సంస్కరణలు చేపట్టాలంటే అనేక అడ్డంకులు ఉన్నట్లు సమాచారం. ఈ క్రమంలోనే ప్రధాని రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మంత్రి కొండా సురేఖ మరోసారి తన మానవీయ హృఎదయాన్ని చాటుకున్నారు. సచివాలయంలో సోమవారం రాత్ర తన రోజువారి షెడ్యూల్ ను ముగించుకొని ఔట్ డోర్ కార్యక్రమంలో పాల్గొనేందుకు బయలుదేరుతుండగా తన కోసం రైసా బేగం అనే వృద్ధురాలు తన కొడుకు సమీర్ తో కలిసి వేచి చూస్తున్న విషయాన్ని తెలుసుకొని, తన ఛాంబర్ లోకి పిలిపించుకొని మాట్లాడారు. హృఎదయవిదారకమైన తన పరిస్థితిని తెలుసుకొని, ఆవిడ చెప్పిన విషయాలను సావధానంగా విని, అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. సమస్యను పరిష్కరించాల్సిందిగా సంబంధిత అధికారులను ఫోన్ లో అప్పటికప్పుడే ఆదేశించారు.

# చైర్మన్‌కు మీడియా అకాడమీ సిబ్బంది అభినందన

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్ : తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ గా నియమితులైన సీనియర్ జర్నలిస్టు శ్రీనివాస్ రెడ్డిని మీడియా అకాడమీ అధికారులు సిబ్బంది సోమవారం మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా భవిష్యత్తులో అకాడమీ చేయవలసిన కార్యక్రమాల గురించి నిశితంగా చర్చించారు. చర్చలో మీడియా అకాడమీ సెక్రటరీ నాగులపల్లి వెంకటేశ్వరరావు, మేనేజర్ వెంకటేశం, అకౌంట్స్ అధికారి పూర్ణచంద్రరావు ,లైబ్రరీ వనజ రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

> ప్రతిష్ఠాత్మకమైన కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదాకు సంబంధించి కేంద్ర ప్రభుత్వం సానుకూల సంకేతాలు ఇవ్వకపోవడం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వాన్ని కలవర పెడుతున్నది. ఫలితంగా ఈ ప్రాజెక్టు విషయమై మరింత ముందుకు వెళ్లలేక రేవంత్ రెడ్డి సర్కారు మల్ల గులాలు పడుతోంది. గత ప్రభుత్వం సైతం రెండుసార్లు జాతీయ హోదా కోసం లేఖలు రాసినప్పటికీ, సరైన స్పందన కరువైంది. పలు కారణాలను ఎత్తిచూపుతూ విముఖతను ప్రదర్శించింది. ఈ పరిణామాలు తాజాగా కాంగ్రెస్ సర్కారుకు ప్రతిబంధకంగా తయారయ్యాయి. ప్రత్యేక హోదాకు సంబంధించి జాతీయ హోదాకు సంబంధించి సమీప భవిష్యత్తులో అనుసరించనున్న కార్యాచరణపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం పునరాలోచనలో పడ్డారు. అవసరం అయితే మరోసారి రాష్ట్ర ప్రతినిధి బృందాన్ని కేంద్ర జలశక్తి వద్దకు మరియు ప్రధానమంత్రి వద్దకు పంపించే ఆలోచనలో ఉన్నట్టు సమాచారం. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని కాళేశ్వరం ప్రాజెక్టుపై మరింతగా నిధులను రక్షించేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం శ్రద్ధ చూపే పరిస్థితులు లేవు. జాతీయ హోదా సాధించిన పక్షంలో ప్రాజెక్టు నిర్మాణం రీత్యా, పునరావాసం, ఇతర్రతా వెసులుబాటు ఉంటుందనేది సర్కార్ లక్ష్యంగా మారింది. ఒకవైపు పెద్ద ఎత్తున వస్తున్న విద్యుత్ బిల్లులు, అరవైపు బ్యారేజ్‌ల లోప భూయిష్టత, పగుళ్లు ప్రభుత్వాన్ని కలవరపరుస్తున్నాయి.




# జాతీయ హోదా హుళక్కేనా!

- లొసుగుల గుట్టు విప్పే దిశగా సర్కారు కసరత్తు
- సమస్యల గుప్పిట కాళేశ్వరం విలవిల
- షాక్ కొడుతున్న బిల్లులు
- జాతీయ హోదాపై కేంద్రం వద్దకు త్వరలో రాష్ట్ర బృందం?
- సంక్లిష్ట స్థితిలో సుందిళ్ల బ్యారేజ్ సైతం ఉందంటూ నిపుణుల హెచ్చరిక
- కాళేశ్వరంపై బహుముఖ ప్రణాళికలతో సర్కారు కసరత్తు

ప్రపంచంలోనే అతి పెద్దదైన లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టుగా ప్రాచుర్యం పొందిన కాళేశ్వరం ప్రాజెక్టు పై ఇంకా ప్రతిష్టంభన కొనసాగుతోంది. లక్ష కోట్ల పైగా వ్యయంతో నిర్మించిన ఈ ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించేందుకు కేంద్ర ప్రభుత్వం మల్లగుల్లాలు పడుతున్నది. దీనికి సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా చేసిన అభ్యర్థనపై కేంద్ర ప్రభుత్వం సైతం ఎలాంటి నిర్ణయం తీసుకోకుండా విముఖతను ప్రదర్శిస్తున్నారు. ఇప్పటికే వివాదాస్పదంగా మారిన కాళేశ్వరం ప్రాజెక్టుకు సంబంధించి జాతీయ హోదా విషయంలో కూడా స్పష్టత లేకపోవడంతో ప్రభుత్వానికి దిక్కుతోచని పరిస్థితిలో ఉత్పన్నమయ్యాయి. కాళేశ్వరానికి ఇన్వెస్ట్మెంట్ క్లియరెన్స్ లేదని, ఈ నేపథ్యంలో జాతీయ హోదా ఇవ్వలేమని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. దీంతో కొత్తగా అధికారంలోకి వచ్చిన రాష్ట్ర ప్రభుత్వానికి కింకర్తవ్యం గా మారింది.కాళేశ్వరం ప్రాజెక్టు పై కేంద్ర ప్రభుత్వం సైతం ఇప్పటికే చేసిన కీలక వ్యాఖ్యలు దుమారం



రేవుతున్నాయి. కాళేశ్వరానికి జాతీయ హోదా కల్పించలేమని సంకేతాలు ఇవ్వడాన్ని రాష్ట్ర ప్రభుత్వం జీర్ణించుకోలేకపోతున్నది. కాళేశ్వరానికి ఇన్వెస్ట్మెంట్ క్లియరెన్స్ లేదని,ఈ నేపథ్యంలో జాతీయ హోదా ఇవ్వలేమని పేర్కొనడం గత ప్రభుత్వ తప్పిదమేనని ప్రస్తుత ప్రభుత్వం స్పష్టం చేసింది. కాళేశ్వరం ప్రాజెక్టుకు జాతీయ హోదా కల్పించాలని అప్పటి తెలంగాణ సీఎం కేసీఆర్ 2016, 2018లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ని కోరారు. ఈ ప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులు తీసుకోలేదు. అనుమతులుంటే కాళేశ్వరాన్ని హైపవర్ స్టీరింగ్ కమిటీ పరిశీలించాలి. హైపవర్ కమిటీ అనుమతిస్తేనే జాతీయ హోదా ఇచ్చే అవకాశం ఉంటుంది. అంతేకాదు కాళేశ్వరానికి ఇన్వెస్ట్మెంట్ క్లియరెన్స్ లేదు. జాతీయ ప్రాజెక్టుల జాబితాలో చేర్చే అర్హత దానికి లేదు. అని కేంద్రజలశక్తిశాఖ పేర్కొన్నది.తెలంగాణ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టును ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్మించిన విషయం తెలిసిందే. గోదావరి నది ని ఎత్తిపోసి.. లక్షల ఎకరాలకు నీరు ఇస్తున్నామని గత తెలంగాణ ప్రభుత్వం పేర్కొనడం జరిగింది. ప్రపంచంలో ఇలాంటి అద్భుతమైన ప్రాజెక్టు ఎక్కడా లేదని ఎన్నో సందర్భాల్లో తెలిపింది. ఐతే అదే కాళేశ్వర ప్రాజెక్టులు కొన్ని రోజులుగా తెలంగాణలో హాట్ టాపిక్గా ఉంది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు కాళేశ్వరం ప్రాజెక్టులోని పలు పంప్హౌస్లు నీట మునిగాయి. తప్పుడు డిజైన్ల వల్లే ఈ పరిస్థితి వచ్చిందని విపక్షాలు విమర్శిస్తున్నాయి. వరదలో మునిగిపోయిన పంపులను బాగు చేయాలంటే వందల కోట్ల ఖర్చవుతుందని దుమ్మెత్తిపోస్తున్నాయి. ఈ నేపథ్యంలో కాళేశ్వరం ప్రాజెక్టుపై నీలి నీడలు కమ్ముకున్నాయి.

## తడిసి మోపెడు

కాలేశ్వరం ప్రాజెక్టును అనేక వివాదాలు చుట్టుముడుతున్నాయి. కెసిఆర్ కలల ప్రాజెక్టు కాళేశ్వరంపై మొదటి నుంచి ఆరోపణలు ఉన్నాయి. కాళేశ్వరం ప్రాజెక్టు కరెంట్ బిల్లుకు సంబంధించి పెద్ద ఎత్తున దుమారం రేగుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు విద్యుత్ బకాయిలు 3 వేల 600 కోట్ల రూపాయలుగా తేలడం ఇప్పటికే చర్చనీయాంశంగా మారింది. లక్ష కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వృాఎధా అని విపక్షాలు చెబుతూ వస్తున్నాయి.

కాళేశ్వరం ప్రాజెక్ట్ వైట్ ఎలిఫెంట్ లాంటిదని కొందరు ఇరిగేషన్ నివుణులు చెప్పారు. కేసీఆర్ ఆనాలోచిత నిర్ణయం వల్ల వేల కోట్ల రూపాయలు నిరుపయోగం అయ్యాయని విమర్శలు కొన్ని వర్గాల నుంచి వచ్చాయి. ఇటీవల వచ్చిన గోదావరి వరదలకు కాళేశ్వరం పంప్ హౌజ్ లు నీటమునిగాయి. మూడు వారాల తర్వాత బాహుబలి మోటార్లు బయటపడ్డాయి. నీట మునగడంతో మోటార్లు పాడైపోయాయని,రిపేర్ల కోసం వెయ్యి కోట్ల రూపాయల వరకు ఖర్చు అవుతుందని చెబుతున్నారు. పంప్ హౌజ్ లు మునగడంతో కాళేశ్వరం ప్రాజెక్టుపై వస్తున్న ఆరోపణలు నిజమేనా అన్న చర్చ జనాల్లో సాగుతోంది. ఈ ప్రాజెక్టు ద్వారా గత మూడేళ్లలో సుమారు 140 టీఎంసీల నీటిని ఎత్తిపోసి తరలించగా,ఇందుకు గాను మొత్తం రూ. 3,600 కోట్ల కరెంట్ బిల్లు వచ్చింది. బిల్లులను ప్రభుత్వం సకాలంలో చెల్లించకపోవడంతో విద్యుత్ బకాయిలు అలానే పేరుకుపోతున్నాయి. విద్యుత్ అధికారుల లెక్కల ప్రకారం టీఎస్ఎన్పీడీసీఎల్ కు రూ. 2,575.58 కోట్ల కరెంట్ బిల్లు బకాయి ఉండగా, దక్షిణ తెలంగాణ విద్యుత్ పంపిణీ సంస్థకు రూ. 538.51 కోట్ల బకాయి ఫంది. ఈ



రెండు సంస్థలకు రాష్ట్ర సర్కార్ చెల్లించాల్సిన మొత్తం బకాయిల మొత్తం రూ. 3,114.09 కోట్లు. కరెంట్ బిల్లులను వెంటనే చెల్లించాలని తాజాగా రెండు విద్యుక్ సంస్థలు ఇరిగేషన్ శాఖకు లేఖ రాయడం ప్రాధాన్యతను సంతరించుకుంది. కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా 201920లో 66 టీఎంసీల నీటిని ఎత్తివేయగా, రూ. 1105.82 కోట్ల కరెంట్ బిల్లు వచ్చింది. 202021లో 33 టీఎంసీల నీటిని తరలించగా రూ. 984.77 కోట్ల బిల్లు వచ్చింది. ఈ ఏడాది ఇప్పటివరకు ఎత్తిపోసిన నీటితో కలువుకుంటే గత మూడేళ్లలో మొత్తం 3,600 కోట్ల విద్యుత్ బిల్లు వచ్చింది. కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మల్లన్న సాగర్, కొండపోచమ్మసాగర్, రంగనాయక సాగర్ కు నీళ్లను ఎత్తిపోశారు. ఇందుకోసం గత మూడేళ్లలో 866.21 కోట్ల రూపాయల కరెంట్ బిల్లు వచ్చింది.

327 కోట్లను మాత్రమే చెల్లించింది. ఈ లెక్కన ఒక టీఎంసీ నీటి ఎత్తిపోతకు 25.7 కోట్ల రూపాయల కరెంట్ బిల్లు వచ్చిందని అధికారులు చెబుతున్నారు. ఈ లెక్కన ఎకరం సాగు కోసం కరెంట్ బిల్లే 21 వేల 810 రూపాయలు వస్తుందని లెక్క కట్టారు. కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 19 పంప్ స్టేషన్లు నిర్మించారు. మొత్తం 82 మోటార్లు బిగించారు. ఇందుకోసం 4 వేల 627 మెగావాట్ల పవర్ అవసరం అవుతుందని ప్రభుత్వం మొదట అంచనా వేసింది. యూనిట్కు రూ. 6.30 ల చార్జ్ పడుతుందని.. ఈ లెక్కన ఏడాదికి 8 వేల 541 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేశారు.

కాళేశ్వరం ప్రాజెక్టులో మొత్తం 20 లిఫ్టులు ఉండగా.. ఇప్పటివరకు కేవలం 8 లిఫ్టులు మాత్రమే ఉపయోగించారు. దీనికే మూడేళ్లలో 3 వేల 6 వందల కోట్ల కరెంట్ బిల్లు వచ్చింది. ప్రాజెక్ట్ పూర్తిస్థాయిలో ఆపరేషన్ లోకి వస్తే... అన్ని మోటార్ల పని చేస్తే కరెంట్ బిల్లు ఎలా ఉంటుందో ఊహిస్తేనే కళ్లు బైర్లు కమ్మే పరిస్థితి నెలకొంది.మరోవైపు ప్రభుత్వం గత మూడేళల్లో 140 టీఎంసీల నీటిని ఎత్తిపోశామని చెబుతున్నా.. అందులో వినియోగించింది సగం కూడా లేదంటున్నారు. గత ఏడాది జూలై మొదటి వారంలో మూడు పంప్ హౌజ్ లను ఆన్ చేసి నీటిని ఎల్లంపల్లి ప్రాజెక్టులోకి ఎత్తిపోశారు. అయితే తర్వాత భారీ వర్షాలు రావడంతో గోదావరికి వరద వచ్చింది. ఎల్లంపల్లి గేట్లు ఎత్తి దిగవకు వదిలేశారు.

దీంతో మేడిగడ్డ నుంచి ఎత్తిపోసిన నీటిని ఎల్లంపల్లి ద్వారా మళ్లీ నదిలోకి పంపించారనే విమర్శలు వచ్చాయి. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టుతో గత మూడేళ్లలో పెద్దగా ఉపయోగం లేకపోయినా కరెంట్ బిల్లు రూపంలో ప్రభుత్వానికి 3 వేల 6 వందల కోట్ల భారం పడిందనే ఆరోపణలు వస్తున్నాయి.

## అసలు సిసలైన ఎంక్వయిరీ జరగాలి
### : ఉప్పల గోపాలరావు



తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న కాలేశ్వరం ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలు పక్కన పెట్టాలి. అధికారంలో ఉన్న కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ సంస్థలతో ఎంక్వయిరీ చేయించాలి. అభివృాఎద్ధి కార్యక్రమాలు పాలకులు ప్రకటిస్తే రాజ్యాంగ బద్ధంగా నిర్మించాల్సిన బాధ్యత నిష్ణాతులైన అధికారులదే. అయితే కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలోని మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోగా అన్నారం, సుందిళ్ల లాంటి ప్రాజెక్టులకు కూడా అవంతరాలు ఎదుర వుతాయని మేధావులు మాట్లాడుతున్నారు. అయితే ఈ ప్రాజెక్టుపై రాజకీయ విమర్శలు మానుకొని భవిష్యత్తులో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ప్రజలకు అధికారులు జవాబుదారుతనంగా ఉండాలి.

## బ్యారేజీలపై అనిశ్చితి

కాలేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మూడు బ్యారేజీ కూడా ప్రశ్నార్థకంగా మారాయి. ఇప్పటికే మేడిగడ్డ బ్యారేజి మరియు పగుళ్ళు , లీకేజీలు కనిపించాయి. సుందిళ్ల బ్యారేజ్ బాధ్యత లేకుండా ఉనికి ఇబ్బందిగా పరిణమిస్తుందని ఇప్పటికే నివుణులు హెచ్చరిస్తున్నారు. మేడిగడ్డ బ్యారేజీ 6వ పిల్లర్ కుంగిన విషయం తెలిసిందే. దీంతో సమస్య పరిష్కారం కోసం ఏం చేయాలనే దానిపై ప్రభుత్వం అధ్యయనం కోసం నేషనల్ డ్యామ్ సేఫ్టీ టీమ్కు బాధ్యతలు అప్పగించింది. ఈ టీమ్ రెండు మూడు రోజుల్లో రాష్ట్రానికి వచ్చి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను తనిఖీ చేసింది చేసింది. ఈలోపు బ్యారేజీ కింద సాయిల్ ఎలా ఉంది? పిల్లర్లు కుంగడానికి కారణాలు ఏంటీ? భవిష్యత్లో బ్యారేజ్కు ఏమైనా సమస్యలు వస్తాయా? అనే కోణంలో స్టడీ చేసేందుకు సెంట్రల్ సాయిల్ అండ్ మెటల్ రీసెర్చ్ స్టేషన్కు చెందిన సైంటిస్టులు మేడిగడ్డ బ్యారేజీని సందర్శించారు. బ్యారేజీలోని మిగతా పిల్లర్ల కింద ఉన్న ఇసుక మెల్లమెల్లగా కదిలిన విషయాన్ని వారు గుర్తించినట్టు సమాచారం. బ్యారేజీలో పరిమితి కంటే ఎక్కువ నీటిని స్టోరేజీ చేయడం వల్ల ఈ సమస్య వచ్చిందని ప్రాథమిక నిర్ణయానికి వచ్చినట్టు తెలిసింది. అలాగే నిబంధనలకు విరుద్ధంగా ఎత్తు పెంచి నిర్మించడం వల్ల పిల్లర్ల కింద ఉన్న సాయిల్లో కదలికలు వచ్చినట్టు సైంటిస్టులు అభిప్రాయ పడినట్టు సమాచారం.మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల భవిష్యత్ తేల్చే విషయంలో ప్రభుత్వం నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ సూచన మేరకు ముందుకు వెళ్లాలని నిర్ణయానికి వచ్చింది. త్వరలో ఎన్డీఎస్ఏకు చెందిన టీమ్ అన్ని బ్యారేజీలను పరిశీలించి రిపోర్టు ఇవ్వనున్నాయి. ఆ రిపోర్టు అధారంగానే సమస్య వచ్చిన బ్యారేజీలను రిపేర్లు చేయడమా? లేదా? అనే స్పష్టత వస్తుందని ఇరిగేషన్ శాఖ వర్గాలు వెల్లడించాయి.

## ఖర్చుపై దుమారం



కాళేశ్వరం ప్రాజెక్టులో నీటిలో మునిగిన పంప్ హౌజ్ మరమ్మత్తుల ఖర్చులు రూ.300 కోట్ల మేర ఖర్చు అవుతుందని చేస్తున్న ప్రచారంలో నిజం లేదని అధికార వర్గాలు పేర్కొన్నాయి. పంప్ హౌజ్ల మరమ్మతలకు అయ్యే ఖర్చు రూ.20 కోట్లకు మించదని స్పష్టం చేశారు. ఆ భారం ప్రభుత్వంపై పడబోదని.. మరమ్మతు ఖర్చు కూడా ప్రాజెక్టు కట్టిన కాంట్రాక్టర్లే భరిస్తారని అప్పట్లో స్పష్టం చేశారు. బురదలో కూరుకుపోయిన పంప్హౌజ్లను మరమ్మతు చేసి సెప్టెంబర్ లోపు మళ్లీ నడిపిస్తామని పేర్కొన్నారు. నిబంధనలకు విరుద్ధంగా ప్రాజెక్టును నిర్మించానడంలో నిజం లేదని గత ప్రభుత్వం స్పష్టం చేయడం జరిగింది. కేంద్ర పరిధిలోని 18 సంస్థలు అనుమతి ఇచ్చిన తర్వాతే కాళేశ్వరం ప్రాజెక్టు కట్టారని స్పష్టంచేశారు. కనీవినీ ఎరుగని రీతిలో వర్షాలు పడడం వల్లే.. ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. కడెం ప్రాజెక్టుకు మరమ్మతులు చేశామని, అందుకే అంత పెద్ద వరదలు వచ్చినా తట్టుకొని నిలబడిందని పేర్కొన్నారు. అయితే ప్రస్తుత ప్రభుత్వం అప్పటి ప్రభుత్వ వ్యాఖ్యలను కొట్టి పారేసింది. భారీ ఎత్తున అవినీతి జరిగిందని ముఖ్యమంత్రి సహా ఇరిగేషన్ శాఖ మంత్రి సైతం స్పష్టం చేశారు. దీనికి సంబంధించి దుబారా జరిగింది అనడానికి, అవినీతికి పాల్పడ్డారని చెప్పడానికి కాదు నివేదిక మరియు నేషనల్ డ్యా సేఫ్టీ నివేదికలే నిదర్శనమని కాంగ్రెస్ ప్రభుత్వం పేర్కొన్నది.

**వి.వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్.**



# ఆపరేషన్ వాలెంటైన్ విజువల్ ఫీస్ట్ లా వుంటుంది

## పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ మోస్ట్ అవైటెడ్ ఎయిర్ ఫోర్స్ యాక్షనర్ 'ఆపరేషన్ వాలెంటైన్'. శక్తి ప్రతాప్ సింగ్ హడా దర్శకత్వం వహించిన ఈ చిత్రాన్ని సోనీ పిక్చర్స్ ఇంటర్నేషనల్ ప్రొడక్షన్స్, సందీప్ ముద్దా రినైసన్స్ పిక్చర్స్ నిర్మించారు. గాడ్ బ్లెస్ ఎంటర్టైన్మెంట్ (వకీల్ ఖాన్), నందకుమార్ అబ్బినేని సహ నిర్మాతలు. మెగాస్టార్ చిరంజీవి గారు ముఖ్య అతిథిగా హాజరైన ప్రీరిలీజ్ ఈవెంట్ చాలా గ్రాండ్ గా జరిగింది. ప్రీరిలీజ్ ఈవెంట్ లో పద్మ విభూషణ్ మెగాస్టార్ చిరంజీవి గారు మాట్లాడుతూ.. మా కుటుంబంలో ఎవరి ఈవెంట్ జరిగినా తమ ఇంట్లో వేడుకలా ఉరకలెత్తే ఉత్సాహంతో ముందుకు వచ్చి మమ్మల్ని ఉత్సాహపరిచే మా అభిమానులు శిరస్సువంచి నమస్కారిస్తున్నాను. నేను కొన్ని రోజుల క్రితం అమెరికాలో ఉన్నప్పుడు నీతో మాట్లాడాలి డాడీ అంటూ వరుణ్ తేజ్ నుంచి మెసేజ్ వచ్చింది. వరుణ్ సాధారణంగా నాకు మెసేజ్లు పెట్టడు.. నేరుగా మాట్లాడతాడు. ఏమైందో అనుకున్నా. హైదరాబాద్ తిరిగొచ్చాక ఈ సినిమా, ఈవెంట్ గురించి చెప్పాడు. రియల్ హీరోలపై తీసిన చిత్రం గురించి మీరు చెబితే రీచ్ వేరేలా ఉంటుందన్నాడు. సరహద్దుల్లో ఉంటూ మనల్ని కాపాడే వారియర్స్ గురించి చెప్పడం నాకు దక్కిన గొప్ప అవకాశంగా భావిస్తున్నాను. ఈ వేడుకకు రావడం గర్వంగా ఉంది. పుల్వామాలో జరిగిన ఉగ్రదాడిలో 40మంది సీఆర్పీఎఫ్ జవాన్లు వీర మరణం పొందారు.అది గుర్తొచ్చినప్పుడల్లా మనసు హృా ఎదయవిదారకరంగా ఉంటుంది. ఆ దాడిలో వీరమరణం పొందిన జవాన్లకు నివాళి అర్పించేలా.. దానికి కారణమైన శత్రువులపై ప్రతీకారం తీర్చుకునేందుకు మన భారత వైమానిక దళం చేసిన సాహసోపేతమైన యుద్ధమే ఈ సినిమా. ఫిబ్రవరి 14న ఈ సర్జికల్ స్ట్రయిక్స్ చోటు చేసుకుంది కాబట్టి సినిమా పరంగా పెట్టిన పేరు 'ఆపరేషన్ వాలెంటైన్'అని వరుణ్ చెప్పినప్పుడు చాలా సెన్సిబుల్ గా వుందనిపించింది. తెలుగులో అవకాశాలు వుంటాయి, మంచి పారితోషికం ఉంటుందని, కమర్షియల్ డైరెక్టర్గా స్థిరపడిపోవచ్చనే ఉద్దేశంతో దర్శకు డు శక్తి ప్రతాప్ ఇక్కడకు రాలేదు. తన సొంత ఖర్చుతో దాదాపు ఐదు లక్షలు ఖర్చు చేసి సర్జికల్ స్ట్రైక్పై షార్ట్ ఫిల్మ్ తీశాడు. ఇండియన్ ఎయిర్స్ ఫోర్స్ అది చూసి ఆశ్చర్యపోయింది. ఈసారి సినిమా తీస్తే మరింత సమాచారం మేమిస్తామని అధికారులు ఆయన్ను ప్రోత్సాహించారు. వారు ఇచ్చిన సమాచారంతో ఈ కంటెంట్ ని అద్భుతంగా తీశాడు. సిద్దు, సోనీ పిక్చర్స్ కలసి చాలా గ్రాండ్ గా ఈ సినిమాని నిర్మించారు. సినిమా అద్భుతంగా వచ్చిందని చెబుతుంటే చాలా ఆనందంగా అనిపించింది. ఇలాంటి సినిమాలు ఆడాలి. ముఖ్యంగా యూత్ చూడాలి. ఇలాంటి సినిమాలు చూస్తున్నప్పుడు దేశభక్తి ఉప్పొంగుతుంది. రియల్ హీరోస్ కి ఒక సెల్యూట్ గా ఈ సినిమా మనమందరం చూసి తీరాలి. ఈ చిత్రాన్ని 75 రోజుల్లో చిత్రీకరించారు. రిజనబుల్ బడ్జెట్లో ఇలాంటి విజువల్స్, రిచ్ నెస్ ఇవ్వడం ఆషామాషీ విషయం కాదు. ఆ విషయంలో సినిమా విడుదలకు ముందే దర్శకుడు శక్తి సక్సెస్ అయ్యారు. దీన్ని అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలి. నవదీప్ మా కుటుంబ సభ్యుడిలాంటివాడు. రామ్ చరణ్ ధ్రువ సినిమాలోని తన నటన నాకు ఇష్టం. ఇందులోనూ మంచి పాత్ర పోషించాడు. అభినవ్ ట్యాలెంటెడ్. సోషల్ మీడియాలో కనిపించే మీమ్స్లో తనే ఎక్కువగా కనిపిస్తాడు. చరణ్, వరుణ్.. ఇలా వీరంతా నన్ను చూస్తూ వేరే రంగంలోకి వెళ్లలేకపోయారని భావిస్తాను. చిన్నప్పటి నుంచి సినిమా వాతావరణంలో పెరిగారు. ఈ విషయంలో నేను అందరినీ ప్రోత్సహిస్తా. ఎందుకంటే చిత్ర పరిశ్రమను నేను గౌరవిస్తా. మనం ఎంతగా గౌరవిస్తే అంతగా మనల్ని అక్కున చేర్చుకుంటుందని బలంగా నమ్మా. అలాంటి ఇండస్ట్రీలోకి నా బిడ్డలొచ్చారంటే ఇంతకంటే కావాల్సిందేముంది. నన్ను స్ఫూర్తిగా తీసుకొని పరిశ్రమలోకి వచ్చారమో కానీ నటుడిగా వరుణ్ నన్ను ఎప్పుడూ ఫాలోకాలేదు. ముందు నుంచీ విభిన్న కథలు ఎంపిక చేసుకుంటూ వస్తున్నాడు. మా కుటుంబ హీరోల్లో ఎవరికీ రాని ఇలాంటి అవకాశాలు వరుణ్కు వచ్చాయి. తను అవకాశాన్ని క్రియేట్ చేసుకున్నాడు. ముకుంద, కంచె, గద్దలకొండ గణేష్, ఫిదా, తొలిప్రేమ ఇవన్నీ దేనికవే భిన్నమైన చిత్రాలు. అన్ని జోనర్స్ ని టచ్ చేస్తూ సక్సెస్ ఫుల్ గా ముందుకు వెళ్తున్నాడు. ఎయిర్ ఫోర్స్పై టాలీవుడ్లో తెరకెక్కిన తొలి చిత్రమిదే. ఈ చిత్రం ప్రేక్షకులకు కన్నుల పండగలా వుంటుంది. గతేడాది హాలీవుడ్ సినిమా టాప్గన్లోని విజువల్స్ చూసి ఇలాంటిది మనం తీయగలమా? అనుకున్నా. ఇప్పుడు మన వాళ్ళు వరుణ్, సిద్దు, శక్తి వీరంతా ఆపరేషన్ వాలెంటైన్ అదే స్థాయిలో తీశారు. టాలెంట్ ఒకరి సొత్తు కాదు. మనం కూడా ఆ స్థాయిలో వున్నాం. సినిమాలో పని చేసిన నటీనటులు, సాంకేతిక నిపుణులందరికీ నా బెస్ట్ విషెష్. ఈ సినిమా గొప్ప విజువల్ ఎక్స్ పీరియన్స్. మార్చి 1న థియేటర్లలో చూసేందుకు చాలా ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. ఈ సినిమాని విజయవంతం చేసి మన సైనికులకు సెల్యూట్ చేయాల్సిన బాధ్యత అందరిపై వుంది. జై హింద్" అన్నారు.

## నాని, సుజిత్ కాంబో అనౌన్స్మెంట్



వరుస హిట్లతో దూసుకెళ్తున్న నేచురల్ స్టార్ నాని ప్రస్తుతం డీవీవీ ఎంటర్టైన్మెంట్ బ్యానర్పై రూపొందుతున్న 'సరిపోదా శనివారం' చిత్రంలో నటిస్తున్నారు. నాని బర్త్డే స్పెషల్గా టీజర్ను విడుదల చేసిన ప్రొడక్షన్ హౌస్ మరో ప్లెజెంట్ సర్ప్రైజ్ ఇచ్చింది. నాని పుట్టినరోజున డబుల్ ట్రీట్ను అందిస్తూ బ్యానర్లో నాని32ని ప్రకటించారు. డివివి దానయ్య, కళ్యాణ్ దాసరి సంయుక్తంగా నిర్మించనున్న కొత్త చిత్రానికి దర్శకుడు సుజీత్ దర్శకత్వం వహించనున్నారు.

ప్రస్తుతం పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో 'ఓజి' సినిమా చేస్తున్న సుజీత్ తన తదుపరి సినిమా కోసం నానితో జతకట్టనున్నారు. 'సరిపోదా శనివారం' షూటింగ్ పూర్తయిన తరువాత ఇది ఫ్లోర్స్ పైకి వెళ్లనుంది. ఇది సుజీత్ సినిమా. పవర్ తర్వాత... లవర్ వస్తాడు నాని32 అని ట్వీట్ చేశారు నాని. అద్భుతమైన యాక్షన్ రైడ్గా రూపొందించబడిన ఈ చిత్రం కాన్సెప్ట్ వీడియో ద్వారా అనౌన్స్ చేశారు. ఒక హింసాత్మక వ్యక్తి అహింసాత్మకంగా మారినప్పుడు, అతని ప్రపంచం తలక్రిందులుగా మారుతుంది. ఇది సినిమా బేసిక్ లైన్ స్టోరీ. ఇది యూనిక్, ఇంట్రస్టింగ్ గా వుంది.

## మా ఊరి రాజారెడ్డి ట్రైలర్ లాంచ్



నిహాన్, వైష్ణవి కాంబ్లే జంటగా రవి బాసర దర్శకత్వంలో ఆర్ ఎస్ మూవీ మేకర్స్ పై రజిత రవీందర్ ఎర్ర, సునీత వెంకటరమణ అయిత నిర్మాతలుగా నిర్మిస్తున్న చిత్రం మా ఊరి రాజారెడ్డి. ఈ సినిమాకి సంబంధించి విడుదల చేసిన ఫస్ట్ లుక్ కి మంచి స్పందన లభిస్తోంది. నేడు ట్రైలర్ లాంచ్ ఈవెంట్ చాలా ఘనంగా జరిగింది. మార్చ్ 1న గ్రాండ్ గా ఈ సినిమాని ప్రేక్షకులు ముందుకు తీసుకురాబోతున్నారు.ఎక్స్ సెంట్రల్ మినిస్టర్ వేణుగోపాల చారి గారు మాట్లాడుతూ : మా ఊరి రాజారెడ్డి అనే సినిమా స్వర్గీయ రాజా రెడ్డి గారిని గుర్తుకు చేసేలా ఉంటుంది. ఆయన అంచలంచెలుగా రాజకీయాల్లో ఒక నిష్ణాతుడైన ముఖ్యమంత్రిగా ఎదిగిన కథను మన ముందుకు తీసుకొస్తున్నారు. ఆయన మంచితనానికి నిదర్శనంగా ఈ చిత్రాన్ని నిర్మించడం చాలా ఆనందంగా ఉంది. ఈ చిత్రంలో నటించిన వాళ్లు సాంకేతిక నిపుణులు అందరూ నిర్మల్ ప్రాంతం వాళ్ళు రావడం నిజంగా ఆనందదాయకం. ఈ రోజున నిజంగా హైదరాబాద్ ఒక ముఖ్య ప్రాంతంగా మారడం. ఇక్కడ నుంచి మన తెలుగు సినిమాలు ప్రపంచ స్థాయికి ఎదగడం చాలా ఆనందంగా అనిపిస్తుంది. నేడు తెలంగాణలో నిర్మల్, అదిలాబాద్, వరంగల్ లాంటి ప్రదేశాల్లో చాలా అద్భుతమైన లొకేషన్స్ ఉన్నాయి. అదేవిధంగా అద్భుతమైన వాటర్ ఫాల్స్ అటవీ ప్రాంత లోకేషన్లు మన దగ్గర ఉన్నాయి. ఇందాక చెప్పినట్టు ఈ సినిమాని నిర్మల్ ప్రాంతం వాళ్ళు నిర్మించడం, నటించడం చాలా శుభ పరిణామం. ఈ సినిమా మంచి సక్సెస్ అవ్వాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

నిర్మాత వెంకటరమణ గారు మాట్లాడుతూ : మా ఊరి రాజారెడ్డి సినిమాని నిర్మల్ చుట్టుపక్కల ప్రాంతాల్లో నిర్మించడం జరిగింది. ఖచ్చితంగా ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుంది. ప్రేక్షకుల ఆశీస్సులు మాపై ఉండాలి ఈ సినిమా మన సక్సెస్ చెయ్యాలి అని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

హీరో నిహాన్ మాట్లాడుతూ : ఈరోజు మా అమ్మగారు నిర్మల గారు ఇక్కడికి రాలేదు. నేను సినిమాలో నటించాలి అనుకుంటున్నాను అంటే చేయి బేటా నువ్వు కచ్చితంగా అవుతారు సక్సెస్ అవుతావు అని నన్ను ప్రోత్సహించింది మా అమ్మగారే. ఈ సినిమాకి నన్ను సెలెక్ట్ చేసుకున్నందుకు మా డైరెక్టర్ గారికి ప్రొడ్యూసర్ గారికి కృాఎతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. హీరోయిన్ వైష్ణవి చాలా బాగా నటించింది. చాలా కష్టపడి సినిమాని చాలా మంచి లొకేషన్స్ లో నిర్మించాం. ఈ సినిమాను ప్రేక్షకులు చూసి మమ్మల్ని ఆశీర్వదించి మంచి సక్సెస్ చేయాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాను అన్నారు.

## మస్తు షేడ్స్ ఉన్నాయ్ రా

### సినిమాను ప్రేక్షకులు ఆదరిస్తున్నారు



విలక్షణ డైలాగ్ డెలివరీతో నటుడిగా తనకంటూ ఓ మార్క్ క్రియేట్ చేసుకున్న అభినవ్ గోమఠం హీరోగా, వైశాలిరాజ్ హీరోయిన్గా రూపొందిన చిత్రం మస్తు షేడ్స్ ఉన్నాయ్ కాసుల క్రియేటివ్ వర్క్స పతాకంపై తిరుపతి రావు ఇండ్ల దర్శకత్వంలో భవాని కాసుల, ఆరెమ్ రెడ్డి, ప్రశాంత్.వి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఫిబ్రవరి 23న ఈ చిత్రం ప్రపంచవ్యాప్త ంగా విడుదలైంది. క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్గా ఈ చిత్రం ప్రేక్షకుల ఆదరణతో విజయంవంతగా ప్రదర్శింపబడుతోంది. ఈ సందర్భంగా చిత్ర యూనిట్ ఆదివారం థ్యాంక్స్ మీట్ను ఏర్పాటు చేసింది. చిన్న సినిమా విడుదల కావాలంటే నేడు ఎంతో కష్టమని, ఈ సినిమా గురించి ఎన్నో అటుపోటులు ఎదుర్కొన్నానని, నేడు సినిమా విడుదలై ప్రేక్షకుల ఆదరణంతో విజయవంతంగా ప్రదర్శింపబడుతోందని, ఇందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి నా ధన్యవాదాలు అంటూ కన్నీటి పర్యంత మయ్యారు నిర్మాత భవాని కాసుల. దర్శకుడు మాట్లాడుతూ మా చిన్న సినిమాకు మీడియా అందిస్తున్న సహకారం మరువలేనిది. వాళ్లు భుజాలపై మా సినిమాను మోస్తున్నారు. రోజు రోజుకు సినిమా పట్ల ప్రేక్షకుల ఆదరణ పెరుగుతుంది. తప్పకుండా మా సినిమాను అందరూ చూసి ఎంకరైజ్ చేయాలని కోరుకుంటున్నాను అన్నారు. నటుడు అభినవ్ గోమఠం మాట్లాడుతూ సినిమా విడుదల వరకు ఎంతో ఒత్తిడి వుండేది. ఫైనల్గా సినిమా పట్ల ప్రేక్షకుల స్పందన చూసి రిలాక్స్ అయ్యాను. నిర్మాత భవాని గారు ఈసినిమా కోసం ఎంతో కష్టపడ్డారు. అందరి శ్రమకు తగిన ప్రతిఫలం లభించిందని అన్నారు. ఈ సమావేశంలో హీరోయిన్ వైశాలి, రచయిత రాధాకష్ణ, నటులు రోహనగ్రయ్, మెయిన్ తదితరులు పాల్గొన్నారు.

### ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్

## 'భూతద్ధం భాస్కర్ నారాయణ'

### రాశి సింగ్



శివ కందుకూరి హీరోగా రూపొందిన యూనిక్ క్రైమ్ థ్రిల్లర్ భూతద్ధం భాస్కర్ నారాయణ అద్భుతమైన ప్రమోషనల్ కంటెంట్ తో హ్యూజ్ బజ్ ని క్రియేట్ చేస్తోంది. స్నేహాల్, శశిధర్, కార్తీక్ నిర్మించిన ఈ సినిమాకి పురుషోత్తం రాజ్ దర్శకత్వం వహిస్తున్నారు. డిఫరెంట్ కంటెంట్ కాన్సెప్ట్ తో రూపొందిన ఈ సస్పెన్స్ థ్రిల్లర్ నుంచి ఇప్పటికే విడుదలైన టీజర్, సీట్ ఎడ్జ్ థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ తో అలరించిన ట్రైలర్ ప్రేక్షకుల్లో క్యురియాసిటీ పెంచింది. మార్చి 1న ఈ చిత్రం విడుదల కానుంది. ఈ నేపథ్యంలో చిత్రంలో హీరోయిన్ గా నటించిన రాశి సింగ్ విలేకరుల సమావేశంలో భూతద్ధం భాస్కర్ నారాయణ పంచుకున్నారు. మాది రాయ్ పూర్. ఢిల్లీ యూనివర్శిటీలో చదువుకున్నాను. పరిశ్రమలోకి వచ్చే ముందు ఏడాది కాలం పాటు ఎయిర్ హోస్టెస్ గా ఉద్యగం కూడా చేశాను. అయితే చిన్నప్పటి నుంచి సినిమాలపై ఆసక్తి వుంది. చిన్నప్పుడే హీరోయిన్ అయిపోవాలని బలంగా కోరుకున్నాను(నవ్వుతూ). చాలా హార్డ్ వర్క్ చేసి సినిమాల్లోకి వచ్చాను. సంతోష్ శోభన్ తో నటించిన ప్రేమ్ కుమార్ గత ఏడాది విడుదలైయింది. ఆహా లో పాపం పసివాడు చేశాను. ఇప్పుడు శివ కందుకూరి గారితో భూతద్ధం భాస్కర్ నారాయణ లో నటించాను. మేము మొదట్లో ముంబైలో వుండేవాళ్ళం. ఇప్పుడు హైదరాబాద్ కి షిఫ్ట్ అయిపోయాం. టాలీవుడ్ ఇండస్ట్రీ, హైదరాబాద్ నాకు చాలా నచ్చింది. తెలుగులో మాట్లాడటం కూడా నేర్చుకున్నాను. ఈ సినిమా హీరోయిన్ కోసం చాలా కాలంగా అన్వేషిస్తున్నారు. తెలుగు రావడంతో పాటు ఓ కొత్త అమ్మాయి కోసం ప్రయత్నిస్తున్నారు. అలాంటి సమయంలో అనుకోకుండా ఈ సినిమా ఆడిషన్ కి వెళ్ళా. డైరెక్టర్ గారు అనుకున్న పాత్రలో నన్ను పర్ఫెక్ట్ ఛాయిస్ అనుకున్నారు. ఇందులో నా పాత్ర పేరు లక్ష్మీ, చాలా నేచురల్ గా వుంటుంది. ఈ కథ విన్నప్పుడు షాకింగా అనిపించింది. చాలా బలమైన పాత్ర నాది. ఇందులో సస్పెన్స్ థ్రిల్ రోమాన్స్ పాటలు అన్నీ వున్నాయి. ఇందులో రిపోర్టర్ గా కనిపిస్తాను. తర్వాత ఏం జరుగుతుందనే సస్పన్స్ ఇందులో ఆద్యంతం వుంటుంది. క్లైమాక్స్ ని చివరి వరకూ ఎవరూ గెస్ చేయలేరు. శ్రీచరణ్ పాకాల ఇచ్చిన మ్యూజిక్ గూస్ బంప్స్ తెప్పించింది. ఇలాంటి మంచి ప్రాజెక్ట్స్ చేసినందుకు చాలా గర్వంగా వుంది.

## రాధా మాధవంను పెద్ద హిట్ చేయాలి



వినాయక్ దేశాయ్, అపర్ణా దేవీ హీరో హీరోయిన్లుగా గోనాల్ వెంకటేష్ నిర్మించిన అందమైన ప్రేమ కథా చిత్రం రాధా మాధవం. ఈ మూవీకి దాసరి ఇస్సాకు దర్శకత్వం వహించారు. వసంత్ వెంకట్ బాలా ఈ చిత్రానికి కథ, మాటలు, పాటలను అందించారు. ఇప్పటికే రాధా మాధవం సాంగ్, టీజర్, ట్రైలర్ ఇలా అన్నీసినిమాపై పాజిటివ్ బజ్ను క్రియేట్ చేశాయి. ఈ చిత్రం మార్చి 1న విడుదల కాబోతోంది. ఈ సందర్భంగా చిత్రయూనిట్ మీడియా ముందుకు వచ్చింది. ఈ కార్యక్రమంలో నిర్మాత గోనాల్ వెంకటేష్ మాట్లాడుతూ.. మా సినిమాకు పని చేసిన ప్రతీ ఒక్కరికీ థాంక్స్. మార్చి 1న మా చిత్రం రాబోతోంది. ఓ అందమైన ప్రేమ కథా చిత్రంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. మా సినిమాను ఆడియెన్స్ ఆదరించి పెద్ద సక్సెస్ చేయాలని కోరుకుంటున్నాను అని అన్నారు.

దర్శకుడు దాసరి ఇస్సాకు మాట్లాడుతూ.. కథ విన్న వెంటనే నాకు చాలా నచ్చింది. మా రైటర్ అద్భుతంగా కథను రాశారు. రియల్ ఇన్సిడెంట్స్ ఆధారంగా ఈ కథను రాశారు. కథ విన్న తరువాత నాకు వినాయక్ గుర్తొచ్చాడు. ఆఎమోషనల్ బ్లాక్ బస్టర్ సిద్ధార్థ్ రాయ్'

పాపులర్ చైల్డ్ ఆర్టిస్ట్, యంగ్ హీరో దీపక్ సరోజ్ హీరోగా అరంగేట్రం చేసిన చిత్రం సిద్ధార్థ్ రాయ్. హరీష్ శంకర్, వంశీ పైడిపల్లి వంటి పెద్ద దర్శకుల వద్ద పనిచేసిన వి యశస్వీ ఈ చిత్రానికి దర్శకత్వం వహించారు. తన్వి నేగి కథానాయికగా నటించిన ఈ చిత్రాన్ని శ్రీ రాధా దామోదర్ స్టూడియోస్, విహాన్ విహిన్ క్రియేషన్స్ పతాకాలపై ప్రొడక్షన్ నెం 1గా జయ అడపాక, ప్రదీప్ పూడి, సుధాకర్ బోయినలు సంయుక్తంగా నిర్మించారు. ఫిబ్రవరి 23న ప్రపంచవ్యాప్తంగా విడుదలైన ఈ చిత్రం అందరినీ అలరించి యూత్ ఫుల్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ గా అలరిస్తోంది. ఈ నేపథ్యంలో చిత్ర యూనిట్ సక్సెస్ ప్రెస్ మీట్ ని నిర్వహించింది.

యూత్ ఫుల్ ఎమోషనల్ బ్లాక్ బస్టర్ సక్సెస్ మీట్ లో దర్శకుడు వి యశస్వీ మాట్లాడుతూ.. సిద్ధార్థ్ రాయ్ సినిమా థియేటర్స్ లో ఆదరిస్తున్న ప్రేక్షకులకు, ముఖ్యంగా యూత్ కి మా యూనిట్ తరవున ధన్యవాదాలు. థియేటర్స్ లో మంచి ఫుట్ పాల్ వుంది. అన్ని ఏరియాల నుంచి డిస్ట్రిబ్యుటర్స్, ఎగ్జిబ్యూటర్స్ ఫోన్స్ చేసి ఈ వారం వచ్చిన సినిమాల్లో సిద్ధార్థ్ రాయ్ మంచి సినిమాగా రన్ అవుతుందని చెప్పడం అనందంగా వుంది. ఈ రోజు ఇంకాస్త మెరుగ్గా ఫుట్ ఫాల్ వుంది. ఈ వీకెండ్ మా సినిమా మరింత ప్రేక్షకుల ఆదరణ అందుకొని ముందుకు వెళ్తుందని భావిస్తున్నాం. సినిమాకి చాలా మంచి రెస్పాన్స్ వుంది. యువ ప్రేక్షకులు ఫస్ట్ హాఫ్ కి చాలా కనెక్ట్ అయ్యారు. సెకండ్ హాఫ్ కి పెద్దలు, ఫ్యామిలీస్ కనెక్ట్ అయ్యారు. ఒక యునిక్ బ్లెండ్ తో వుంది సినిమా. మేము అనుకున్నట్లే ఆడియన్స్ నుంచి రెస్పాన్స్ వుంది. దీపక్, తన్వి పెర్ఫార్మెన్స్ కి మెస్మరైజ్ అవుతున్నారు. పాటలని కూడా ఎంజాయ్ చేస్తున్నారు. మా సినిమా థియేటర్స్ లో ఇంకా బాగా ఆడి మేము అనుకున్నట్లుగా కమర్షియల్ పే అఫ్ ఇస్తుందని నమ్ముతున్నాం. మా సినిమాని ఆదరిస్తున్న ప్రేక్షకులకు ధన్యవాదాలు" తెలిపారు. యన హైట్కు తగ్గ హీరోయిన్ను వెతికాం. చివరకు అపర్ణా దేవి గారు కనిపించారు. ఆమె చక్కగా నటించారు.


PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.